జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 90 | హైదరాబాద్, జనవరి 21 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




# బడ్జెట్‌పై బండెడు ఆశలతో సామాన్య ప్రజలు..

## బ్యాంకింగ్ రంగంలో మార్పులపై సర్వత్రా ఉత్కంఠ..!

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దేశ బడ్జెట్‌ను త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించి ఆర్థిక మంత్రి మధ్యతరగతి ప్రజలకోసం ఎటువంటి విధానాలను ప్రకటించవచ్చు అనే అంశం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.గత ఏడాది డిసెంబర్‌లో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంస్కరణల విషయంలో మోదీ ప్రభుత్వ విధానం "మధ్యతరగతి అవసరాలకు సున్నితమైనది" అంటూ ఒక ప్రకటన చేశారు. బ్యాంకింగ్ రంగ సంస్కరణలను మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టినట్లు ఆమె చెప్పారు. అయితే, ఆర్థికమంత్రి మాటలు బ్యాంక్ డిపాజిట్ ఇన్సూరెన్స్ వంటి పథకాలకు సంబంధించినది అయివుండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంస్కరణల విషయంలో మోదీ ప్రభుత్వ విధానం "మధ్యతరగతి అవసరాలకు సున్నితమైనది" అంటూ ఒక ప్రకటన చేశారు. బ్యాంకింగ్ రంగ సంస్కరణలను మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టినట్లు ఆమె చెప్పారు. అయితే, ఆర్థికమంత్రి మాటలు బ్యాంక్ డిపాజిట్ ఇన్సూరెన్స్ వంటి పథకాలకు సంబంధించినది అయివుండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.బ్యాంకింగ్ సంస్కరణల్లో భాగంగా మధ్యతరగతి ప్రజల కోసం తీసుకువస్తున్న పథకాలు వారి జీవితాల్లో వెలుగులు తీసుకువస్తాయనే విషయాన్ని కాదనలేం. కానీ, నిజంగా మధ్యతరగతి ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అనే అంశాన్ని కూడా ఈ సందర్భంగా బేరీజు వేయాల్సిన అవసరం ఉంది. ఇదే అంశంలో కొందరు మధ్యతరగతి ప్రజలను ప్రజాపాలన ప్రత్యేకంగా పలకరించింది. ఈ బడ్జెట్ నుంచి బ్యాంకింగ్ రంగానికి సంబంధించి ప్రజలు ఏమి కోరుకుంటున్నారనే విషయంపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంది. మరి వారు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం. బ్యాంకింగ్ సంస్కరణల్లో భాగంగా మధ్యతరగతి ప్రజల కోసం తీసుకువస్తున్న పథకాలు వారి జీవితాల్లో వెలుగులు తీసుకువస్తాయనే విషయాన్ని కాదనలేం. కానీ, నిజంగా మధ్యతరగతి ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అనే అంశాన్ని కూడా ఈ సందర్భంగా బేరీజు వేయాల్సిన అవసరం ఉంది. (మిగతా 2లో..)

# సరికొత్త బ్రహ్మోస్ క్షిపణి పరీక్షలు విజయవంతం



న్యూఢిల్లీ : అత్యాధునిక బ్రహ్మోస్ సూపర్‌సానిక్ క్రూయిజ్ మిస్సైల్ పరీక్ష విజయవంతమైంది. ఒడిశాలోని బాలాసోర్ తీరంలో ఈ పరీక్షను గురువారం నిర్వహించారు. దీనికి అత్యాధునిక సాంకేతికతలను జోడించారు. వీటి సామర్థ్యం విజయవంతంగా రుజువైంది. రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలను ఉటంకిస్తూ ఓ వార్తా సంస్థ ఈ వివరాలను తెలిపింది. బ్రహ్మోస్ సూపర్‌సానిక్ క్రూయిజ్ మిస్సైల్‌ను జనవరి 11న భారత నావికా దళం కూడా పరీక్షించిన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విశాఖపట్నం యుద్ధ నౌక నుంచి దీనిని పరీక్షించారు. సముద్రం నుంచి సముద్రంపైగల లక్ష్యాలను ఛేదించే అత్యాధునిక బ్రహ్మోస్ సూపర్‌సానిక్ క్రూయిజ్ మిస్సైల్ వేరియంట్‌ను పరీక్షించినట్లు రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అధికారి ఒకరు తెలిపారు. లక్ష్యంగా ఏర్పాటు చేసిన నౌకను ఇది అత్యంత కచ్చితంగా ఢీకొట్టిందని తెలిపారు. భారత్, రష్యా కలిసి ఈ క్షపణిని తయారు చేశాయి. భారత దేశానికి డీఆర్‌డీవో ప్రాతినిధ్యం వహిస్తోంది. (మిగతా 2లో..)

# ఫిబ్రవరి 16 నుంచి మేడారం మహాజాతర..

## కోవిడ్ ఆంక్షలకు లోబడి సకల ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర సర్కార్



వరంగల్: ఆసియాలోనే అతిపెద్దదైన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర వచ్చే ఏడాది ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు జరుగనుంది. ఈ మేరకు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం పూజారుల సంఘం నిర్ణయించింది. 2022లో జరగనున్న మహాజాతర తేదీలను ప్రకటించారు.తెలంగాణ సుప్రసిద్ధ జాతర, గిరిజన ప్రజల ఆరాధ్య దేవతలు కొలువుదీరిన మేడారంలో మహా జాతర ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు జరగనుంది. దీనికి కోటిన్నర మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, కరోనా మహమ్మారి విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో జాతర జరగనుండడంతో రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు పూజారుల (వడ్డెల) సమావేశం నిర్వహించి, 2022లో జరగనున్న మహాజాతర తేదీలను నిర్ణయించారు. ఈ మేరకు ఫిబ్రవరి 16న కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజు, పునుగొండ్ల నుంచి పగిడిద్దరాజును గద్దెలపైకి తీసుకు వస్తారు. 17న మేడారం సమీపంలోని చిలుకల గుట్ట నుంచి సమ్మక్క దేవతను కుంకుమ భరిణె రూపంలో గద్దెపైకి తీసుకువస్తారు. 18న అమ్మవార్లకు భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. 19న పూజలు నిర్వహించిన అనంతరం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, (మిగతా 2లో..)

# రాష్ట్రంలో కొవిడ్ ఆంక్షలు పొడిగింపు




హైదరాబాద్ : తెలంగాణలో కొవిడ్ ఆంక్షల అమలును సర్కార్ పొడిగించింది. ఈ నెలాఖరు వరకు సభలు, పబ్లిక్ మీటింగ్స్, ర్యాలీలు, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాలపై నిషేధం విధించింది. జనం గుమిగూడే అన్ని కార్యక్రమాలపై ఈనెలాఖరు వరకు ఆంక్షలు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. కొవిడ్ కట్టడిలో భాగంగా నిబంధనలను కఠినతరం చేస్తూ తెలంగాణ గవర్నమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఒక్కరు మాస్క్ ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించాలని ప్రభుత్వం సూచించింది.మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫీవర్ సర్వే చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఫీవర్ సింటమ్స్ ఉన్న వారిని గుర్తించి మెడికల్ కిట్లు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు.. కలెక్టర్ల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కోవిడ్ వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో సీఎస్ సోమేశ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం (మిగతా 2లో..)



# వరుస పేలుళ్లతో వణికిపోయిన పాక్

లాహోర్: వరుస పేలుళ్లతో పాకిస్థాన్ వణికిపోయింది. లాహోర్ అనార్కలీ మార్కెట్‌లో జరిగిన వరుస పేలుళ్లలో ఐదుగురు చనిపోయారు. 24 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది.ఒక్కసారిగా జరిగిన ఘటనతో అంతా ఉలిక్కిపడ్డారు. పేలుళ్ల ధాటికి మార్కెట్‌లో మంటలు చెలరేగాయి. ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పుతున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దాడికి తామే బాధ్యులమని బలోచ్ నేషనల్ ఆర్మీ ప్రకటించుకుంది.

# హైదరాబాద్ డ్రగ్స్ సూత్రదారి అరెస్ట్..

## ఎంతటివారినైనా విడిచిపెట్టేది లేదని సీపీ స్ట్రాంగ్ వార్నింగ్!



హైదరాబాద్: డ్రగ్స్ కేసులో మరో ఇంటర్నేషనల్ స్మగ్లర్ టోనీ.. పోలీసులకు చిక్కాడు. ఇంతటితో అయిపోయిందా ? లేదు సినిమా ఇంకా ఉందంటున్నారు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్. అతనితో లింకులుంటే.. ఎంతటివారినైనా విడిచిపెట్టేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.టోనీ అలియాస్ చుక్కు ఒక్వానా డేవిడ్. విచ్చలవిడిగా మత్తు దందా చేస్తున్న ఇతను ఫైనల్‌గా పోలీసులకు దొరికిపోయాడు. నైజీరియాకు చెందిన టోనీ 2013లో వీసాపై ముంబై వచ్చాడు. వీసా గడువు ముగిసినా.. చట్టవ్యతిరేకంగా అక్కడే ఉంటున్నాడు. ఈస్ట్ అంధేరీలో బట్టల వ్యాపారం పేరిట.. నైజీరియాలో ఉండే మరో ఇంటర్నేషనల్ (మిగతా 2లో..)


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


# గోరఖ్‌పూర్‌లో 1971 సీన్ రిపీట్ అయితే యోగి ఇంటికే!



లఖ్‌నవూ: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో చాలా మంది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన వారు ఉండరు. ఉత్తరప్రదేశ్‌లో సీఎం తరుచూ మారుతుంటారు. 2007కి ముందు వరకు యూపీలో పూర్తి కాలం ముఖ్యమంత్రులు లేరు. కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగినప్పుడు ఆ పార్టీ కేంద్ర నాయకత్వం తరుచూ ముఖ్యమంత్రులను మారుస్తూ ఉండేది. రాత్రికి రాత్రి సీఎం అయిన వ్యక్తులు మళ్లీ ఎంఎల్‌సీ ద్వారానో, లేదంటే ఏదైనా అసెంబ్లీ నుంచి పోటీ చేసో అసెంబ్లీకి వచ్చేవారు. కాంగ్రెస్ ప్రాభవం కోల్పోయాక.. జనతా పార్టీ, ఇతర పార్టీలు వచ్చినప్పటికీ ఏ పార్టీకి సరైన మెజారిటీ రాకపోవడం, సంకీర్ణ ప్రభుత్వాలు ఉండడం వల్ల పూర్తి కాలం ముఖ్యమంత్రులు లేకుండా పోయారు. పార్టీ అధినేతలు ఎన్నికల్లో పోటీ చేసేవారు కాదు, కానీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే తీసుకునే వారు. అందుచేత యూపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎన్నికల అసెంబ్లీ ఏర్పాటుకు ముందు ఎన్నికల ద్వారా రావడం చాలా అరుదు. సీఎం యోగిపై పోటీకి భీంఆర్మీ చీఫ్ పోటీకానీ, ఈసారి యూపీలో మూడు ప్రధాన పోటీదారులు ఉంటే అందులో ఇద్దరు అసెంబ్లీకి ఎన్నికలకు సై అంటున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినతే అఖిలేష్ మైన్‌పురి జిల్లాలోని కర్హాల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ సైతం గోరఖ్‌పూర్ నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఇక మిగిలిన ప్రధాన మూడవ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ. ఈ పార్టీ అధినేత మాయావతి ఈసారి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఈ పోటీని పక్కన పెడితే.. యోగి ఆదిత్యనాథ్ పోటీ చేయబోతున్న స్థానానికి ఒక చేదు అనుభవం ఉంది. గతంలో ఆ స్థానం నుంచి పోటీ చేసిన ముఖ్యమంత్రి (మిగతా 2లో..)

# బడ్జెట్‌పై బండెడు ఆశలతో సామాన్య ప్రజలు..

(మొదటి పేజీ తరువాయి)

ఇదే అంశంలో కొందరు మధ్యతరగతి ప్రజలను ప్రజాపాలన ప్రత్యేకంగా పలకరించింది. ఈ బడ్జెట్ నుంచి బ్యాంకింగ్ రంగానికి సంబంధించి ప్రజలు ఏమి కోరుకుంటున్నారనే విషయంపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంది. మరి వారు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం.మెరుగైన సామాజిక భద్రతా వ్యవస్థ అవసరం అని చాలామంది ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ఏకాంబరం.. ''మధ్యతరగతి ప్రజలకు మరింత డబ్బు ఆదా చేయడంలో సహాయపడటానికి మెరుగైన సామాజిక భద్రతా వ్యవస్థ ఉత్తమ మార్గం" అని భావిస్తున్నట్టు చెప్పారు. అంటే బ్యాంకుల్లో అర్థిక భద్రతను కల్పిస్తూనే మరింత మెరుగైన రాబడి అందించే పథకాలను తీసుకు వస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. దాదాపుగా చాలామంది ప్రజలు ఈ అంశాన్ని కోరుకుంటున్నారు. మెరుగైన సామాజిక భద్రతా వ్యవస్థ అవసరం అని చాలామంది ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ఏకాంబరం.. ''మధ్యతరగతి ప్రజలకు మరింత డబ్బు ఆదా చేయడంలో సహాయపడటానికి మెరుగైన సామాజిక భద్రతా వ్యవస్థ ఉత్తమ మార్గం" అని భావిస్తున్నట్టు చెప్పారు. అంటే బ్యాంకుల్లో అర్థిక భద్రతను కల్పిస్తూనే మరింత మెరుగైన రాబడి అందించే పథకాలను తీసుకు వస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. దాదాపుగా చాలామంది ప్రజలు ఈ అంశాన్ని కోరుకుంటున్నారు.తమ దగ్గర ఉన్న చిన్న చిన్న మొత్తాలను బ్యాంకులలో డిపాజిట్ చేస్తే వాటిపై రాబడి అంతంత మాత్రంగానే ఉంటోందనీ.. ఇక ఎప్పటికప్పుడు బ్యాంకుల వడ్డీరేట్లు సవరిస్తూ రావడంతో వాటిపై సరైన ఆదాయం వచ్చే అవకాశం లేకుండా పోయిందనీ అంటున్నారు. దీనికోసం వివిధరకాలైన పెట్టుబడి మార్గాలలోకి ప్రజలు మళ్లుతున్నారు. అయితే, వీటిలో ఒక్కోసారి తగిలే ఎదురుదెబ్బలకు అసలు కూడా నష్టపోయిన సందర్భంగా ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే ప్రభుత్వం సాధారణ ప్రజల పొదుపు కోసం ప్రత్యేక పథకాలు పకటిస్తే బావుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తమ దగ్గర ఉన్న చిన్న చిన్న మొత్తాలను బ్యాంకులలో డిపాజిట్ చేస్తే వాటిపై రాబడి అంతంత మాత్రంగానే ఉంటోందనీ.. ఇక ఎప్పటికప్పుడు బ్యాంకుల వడ్డీరేట్లు సవరిస్తూ రావడంతో వాటిపై సరైన ఆదాయం వచ్చే అవకాశం లేకుండా పోయిందనీ అంటున్నారు. దీనికోసం వివిధరకాలైన పెట్టుబడి మార్గాలలోకి ప్రజలు మళ్లుతున్నారు. అయితే, వీటిలో ఒక్కోసారి తగిలే ఎదురుదెబ్బలకు అసలు కూడా నష్టపోయిన సందర్భంగా ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే ప్రభుత్వం సాధారణ ప్రజల పొదుపు కోసం ప్రత్యేక పథకాలు పకటిస్తే బావుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇక వివిధ వర్గాల ప్రజలు బ్యాంకులను ప్రైవేటీకరించడంపై కూడా స్పందించారు. అన్ని బ్యాంకులు ప్రైవేట్ సెక్టార్ లోకి వెళ్ళిపోతే ప్రజల సొమ్ముకు భరోసా ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. పైగా.. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చే సేవలకు ప్రయివేట్ బ్యాంకు సేవలకు చాలా తేడా ఉంటుందనీ.. బ్యాంకుల ప్రయివేటీకరణపై పునఃపరిశీలన చేయాలనీ కోరుతున్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ వ్యవస్థ పెద్దగా అందుబాటులో లేదనీ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మెరుగుపరచడం, బ్యాంకుల్లో తమ సొమ్ము డిపాజిట్ చేసుకునే విధంగా గ్రామీణ ప్రజలను ప్రోత్సహించడం అవసరమని మధ్యతరగతి ప్రజలు కోరుకుంటున్నారు. ఇక వివిధ వర్గాల ప్రజలు బ్యాంకులను ప్రైవేటీకరించడంపై కూడా స్పందించారు. అన్ని బ్యాంకులు ప్రైవేట్ సెక్టార్ లోకి వెళ్ళిపోతే ప్రజల సొమ్ముకు భరోసా ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. పైగా.. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చే సేవలకు ప్రయివేట్ బ్యాంకు సేవలకు చాలా తేడా ఉంటుందనీ.. బ్యాంకుల ప్రయివేటీకరణపై పునఃపరిశీలన చేయాలనీ కోరుతున్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ వ్యవస్థ పెద్దగా అందుబాటులో లేదనీ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మెరుగుపరచడం, బ్యాంకుల్లో తమ సొమ్ము డిపాజిట్ చేసుకునే విధంగా గ్రామీణ ప్రజలను ప్రోత్సహించడం అవసరమని మధ్యతరగతి ప్రజలు కోరుకుంటున్నారు. రానున్న బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని మధ్య తరగతి ప్రజలకు మరింత చేరువలోకి వచ్చేలా బ్యాంకింగ్ రంగాన్ని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ లో ప్రతిపాదనలు ఉంటాయని ఆశిస్తున్నారు.రానున్న బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని మధ్య తరగతి ప్రజలకు మరింత చేరువలోకి వచ్చేలా బ్యాంకింగ్ రంగాన్ని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ లో ప్రతిపాదనలు ఉంటాయని ఆశిస్తున్నారు.

## ఫిబ్రవరి 16 నుంచి మేడారం మహాజాతర..

(మొదటి పేజీ తరువాయి)

గోవిందరాజులను వన ప్రవేశం చేయియడంతో మహా జాతర ముగుస్తుందని పూజారులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. జాతరకు రూ. 75 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. భక్తులందరూ మాస్కులు తప్పనిసరిగా ధరించి రావాలని ఆమె సూచించారు. ప్రభుత్వం తరఫున మాస్కులను భక్తులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఇక అర గంటలో దర్శనం పూర్తయ్యే విధంగా ప్రణాళికలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విడత దేశ, విదేశీ భక్తులు ఎక్కువ మంది రావచ్చని మంత్రి రాథోడ్ పేర్కొన్నారు. 8 వేలకు పైగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ట్రాఫిక్ రద్దీకి తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రెండేళ్లకోసారి జాతర జరుగుతుంటుంది. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, చత్తీస్ గఢ్, ఏపీ, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు వస్తుంటారు. ఫిబ్రవరి 18న భక్తులు మొక్కులు తీర్చుకునే కార్యక్రమం ఉంటుంది. 19న అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.

## రాష్ట్రంలో కొవిడ్ ఆంక్షలు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశం నిర్వహించారు. వ్యాక్సినేషన్ తీరుతెన్నులపై కలెక్టర్లకు మినిస్టర్ హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. వ్యాక్సినేషన్‌లోనూ వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి సారించాలని మంత్రి స్పష్టం చేశారు. పకడ్బందీగా జ్వర సర్వే చేపట్టి కొవిడ్‌ను కట్టడి చేద్దామని హరీశ్ కలెక్టర్లకు సూచించారు.

## ముగిసిన మధిర టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



మధిరజనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి :మధిర పట్టణంలోని డిగ్రీ కళశాల వద్ద ఉన్న మైదానంలో మధిర టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన ప్రారంభమైన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఈ రోజుతో ముగిశాయి.అందులో మొదటి బహుమతి వైరా టీం గెలుచుకోగా ,రెండవ బహుమతి మధిర టీం, మూడోవ బహుమతి బోస్ లెవెన్ మధిర టీం ,నాలుగవ బహుమతి సతీష్ స్మితి లెవెన్ టీమ్స్ గెలుపొందాయి. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న %ు=ూ% నాయకులు విజేతలకు బహుమతులు అందజేశారు...ఈ కార్యక్రమంలో మధిర టౌన్ పార్టీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు, నాయకులు యర్రగుంట రమేష్, తాళ్ళూరి హరీష్ బాబు, గద్దల నాని, జెవి రెడ్డి, ఆళ్ల నాగబాబు,కొంగర రవి, %ూఎ%.షన్ను,జగన్నాధ చారి, అబ్దుల్ కురేష్, గుగులోతు కృష్ణ, అక్బర్, మామిళ్ళపల్లి సతీష్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



మేడిపల్లి, జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి) : కాలనీ సమస్యలు డ్రైనేజీ, రోడ్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సాయి ఐశ్వర్య కాలనీవాసులు 3వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అలాగే కాలనీవాసులు ఐక్యత కోసం అసోసియేషన్ ఏర్పాటుకు సహకారం అందించాలని ప్రధానంగా విన్నవించారు. రోడ్ నెంబర్ 1నుండి 22వరకు ఉన్న సమస్యలను అనేకమార్లు సామాజిక మాధ్యమాల్లో విన్నవించినప్పటికి ఫలితం లేకపోయిందని, స్వయంగా కార్పొరేటర్ ను కలిసి తమ సమస్యలను విన్నవించామని కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికైనా తమ సమస్యకు పరిష్కార మార్గం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పందించిన కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారం లభిస్తుందని ప్రధానంగా ఉన్న డ్రైనేజ్, రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అసోసియేషన్ ఏర్పాటుతో అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని, ముఖ్యంగా కాలనీవాసులు ఐక్యంగా ఉండి అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు కార్పొరేటర్.

## రామగుండం సిపి చంద్రశేఖర్ రెడ్డికి ఐజీగా పదోన్నతి



మధిర : రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డికి ఐజీగా పదోన్నతి లభించింది. రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ క్లియరెన్స్ ఇచ్చింది. ఇందులో సిపి చంద్రశేఖర్ రెడ్డికి ఐజీగా ప్రమోషన్ లభించింది. 2014 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన ఆయనకు 2019లో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ) ర్యాంక్ రాగా, ౖ ప్రస్తుతం ఐజీగా పదోన్నతి లభించింది.

## మహనీయుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



చేవెళ్ల : మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, కడమంచి నారాయణ దాస్ పిలుపునిచ్చారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని మొత్కూల గూడ గ్రామంలో మహాత్మా జ్యోతీరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేశారు. మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తున్న నారాయణ దాస్ ను ఆ గ్రామ ఎంపీటీసీ లత శ్రీశైలం, సర్పంచ్ వానరాశి ఎల్లమ్మ సాతయ్య, ఉపసర్పంచ్ శివకుమార్, సొసైటీ చైర్మన్ నర్సిములు లు అభినందించారు. ఈ సందర్భంగా కడమంచి నారాయణ దాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాగం వల్లే నేడు అన్ని వర్గాల వారు రాజకీయంగా ముందడుగు వేస్తున్నారని అన్నారు. విద్య తోనే సమ సమాజం ఏర్పడుతుందని చెప్పారు. బహుజనులు విద్యాపరంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందడుగు వేసే దిశగా పయనించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తాము ఎదిగి మళ్ళీ ఈ సమాజం కోసం తమ వంతు కృషి చేయాలన్న అంబేద్కర్ ఆలోచన పే బ్యాక్ టు సొసైటీ గురించి ఆలోచన చేయాలన్నారు. ఈరోజు ప్రజలు ఇంత స్వేచ్ఛగా బ్రతుకడం కోసం ఆరోజుల్లో అంబేద్కర్ ఎన్నో నిద్రలేని రాత్రుళ్లు గడిపి గొప్ప రాజ్యాగాన్ని రచించి మన జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహిళల చదువుకోసం ప్రత్యేక కృషి చేసిన మహనీయుడని వివరించారు. నేటి యువత గొప్ప చదువులు చదివి మహనీయుల చరిత్ర తెలుసుకుని వారు కలలు కన్న సమాజాన్ని నిర్మించేందుకు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బేడ బుడగ జంగం నాయకులు దళిత యువరత్న అవార్డు గ్రహీత తూర్పాటి మహేష్, బుడగ జంగం రాష్ట్ర నాయకులు కడమంచి మల్లేష్, సంఘం చేవెళ్ళ పార్లమెంట్ ఇంఛార్జి తూర్పాటి పాండు మొత్కూల గూడ గ్రామ వార్డు సభ్యులు సాయిలు, గౌరమ్మ, బాలయ్య, అంజమ్మ, సరస్వతి, మల్లేష్, గ్రామ కార్యదర్శి శివరాజ్, టీఆరెస్ గ్రామ అధ్యక్షులు రమేష్, పాఠశాల చైర్మన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కోసం ఆపరేషన్ స్మైల్

### జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి



మంచిర్యాల బ్యూరో, జనవరి 20, ప్రజాపాలన :బాలల సంరక్షణ, సంక్షేమం కోసం ఆపరేషన్ స్మైల్ సంబంధిత శాఖల సమన్వయంతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్, జిల్లా సంక్షేమ అధికారిణి ఉమాదేవి, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ వాహిద్తో కలిసి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల సంక్షేమం, ఆపరేషన్ స్మైల్ అమలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ, బాలల సంక్షేమ కమిటీ, కార్మిక, పోలీసు శాఖలు, పలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో జిల్లాలో మూడు డివిజన్ల ద్వారా మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లిలలో బాలకార్మికులు, వీధి బాలలు, భిక్షాటన చేయు పిల్లలను గుర్తించి వారి సంక్షేమం కోసం ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ ద్వారా పని చేయడం జరుగుతుందని తెలిపారు. గొర్రెల కాపరులు, సిరామిక్స్ ప్రదేశాలలోనే కాకుండా ఇటుక బట్టీల వద్ద వివిధ రాష్ట్రాల నుండి వచ్చే వారి పిల్లల కోసం పని ప్రదేశంలో తాత్కాలిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని, 16 సంవత్సరాల పైబడిన పిల్లలకు సంబంధించి ఒకేషనల్ ట్రైనింగ్, పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా దీన్ దయాల్ కౌశిక్ యోజన, న్యాక్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ఆసక్తి గల బాలలకు తగు శిక్షణ, ఐ.టి.ఐ. అడ్మిషన్స్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, కార్మిక శాఖ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డ్రగ్స్ సూత్రదారి అరెస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

స్మగ్లర్ స్టార్ బాయ్ నుంచి డ్రగ్స్ తీసుకుని.. దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నాడు. గతంలో పోలీసులు జరిపిన దాడుల్లో అనుచరులు దొరికినా.. టోనీ మాత్రం తప్పించుకున్నాడు. వారిచ్చిన వివరాల ఆధారంగా ముంబై వెళ్లిన హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ టీం.. చాకచక్యంగా టోనీని పట్టుకుంది. హైదరాబాద్‌లో సంపన్నుల పిల్లల్ని టార్గెట్‌గా చేసుకున్న టోనీ.. డ్రగ్స్ దందా మొదలు పెట్టాడు. మహానగరంలో టోనీతో డ్రగ్స్ దందా చేస్తూ కీలకంగా వ్యవహరిస్తున్న 13 మందిని పోలీసులు గుర్తించారు. వారంతా సంపన్న కుటుంబాలకు చెందినవారేననీ.. 9 మందిని అరెస్టు చేశామనీ హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ చెప్పారు. ఈసారి ఎవర్నీ వదిలిపెట్టబోమనీ.. మరోసారి డ్రగ్స్ తీసుకోవాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. స్టార్ బాయ్, టోనీల మధ్య వ్యవహారం చూస్తే%శా% సినిమాల్లో మాఫియా సీన్లు ఎలా పుట్టుకొస్తున్నాయో అర్థమవుతోందన్నారు సీవీ ఆనంద్. హైదరాబాద్‌లో టోనీతో డ్రగ్స్ రిలేషన్ ఉన్నవాళ్లు 300మందికిపైనే ఉన్నారు. ఈసారి ఎవర్నీ వదిలి పెట్టేది లేదని హెచ్చరిస్తున్న పోలీసులు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## సరికొత్త బ్రహ్మోస్ క్షిపణి పరీక్షలు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ఐఎన్ఎస్ విశాఖపట్నం యుద్ధ నౌకను ఇటీవలే భారత నావికా దళంలో చేర్చారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బ్రహ్మోస్, డీఆర్‌డీవో, పారిశ్రామిక రంగాలను ప్రశంసించారు. బ్రహ్మోస్ పరీక్షలు విజయవంతమైనందుకు అభినందించారు. ఆయుధ వ్యవస్థల సమర్థతను గరిష్ఠ స్థాయికి పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లను డీఆర్‌డీవో చైర్మన్ డాక్టర్ జీ సతీశ్ రెడ్డి అభినందించారు. భారత నావికా దళానికి చెందిన యుద్ధ నౌకల్లో ప్రధాన ఆయుధ వ్యవస్థ బ్రహ్మోస్. సముద్రం లోపలి భాగంలో పని చేయగలిగే బ్రహ్మోస్ క్షిపణి వెర్షన్‌ను కూడా అభివృద్ధిపరుస్తున్నారు. వీటిని భారత దేశ జలాంతర్గాముల్లో మాత్రమే కాకుండా మిత్ర దేశాలకు ఎగుమతి కూడా చేస్తారు.

## గోరఖ్‌పూర్‌లో 1971 సీన్ రిపీట్ అయితే యోగి ఇంటికే!

(మొదటి పేజీ తరువాయి)

ఒకరు ఎన్నికల్లో ఓడిపోయి తన ముఖ్యమంత్రి పదవి కోల్పోవాల్సి వచ్చింది. గోరఖ్‌పూర్ నుంచి పోటీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కూడా ఆయనే కావడం గమనార్హం. మళ్లీ 50 ఏళ్ల తర్వాత యోగి ఆ స్థానం నుంచి అసెంబ్లీ బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు.పోటీ చేసే స్థానం ప్రకటించిన అఖిలేష్ యాదవ్భారతీయ జనతా పార్టీకి గోరఖ్‌పూర్ గట్టి పట్టు ఉన్న ప్రాంతం. యోగి సైతం గోరఖ్‌పూర్ నుంచి ఐదుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. అంతకు ముందు యోగి గురువు మహంత్ అవైద్యనాథ్ ఇదే ప్రాంతం నుంచి ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అయితే కొన్ని పరిణామాల కారణంగా యూపీలో 1969లో రాష్ట్రపతి పాలన విధించారు. ఆ సమయానికి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 1970లో రాష్ట్రపతి పాలన ముగిసి.. త్రిభువన్ నరైన్ సింగ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. అప్పటికి అది కాంగ్రెసేతర పక్షాలతో ఏర్పడ్డ సంకీర్ణ ప్రభుత్వం

# కొవిడ్ నియంత్రణ దిశగా పూర్తిస్థాయి చర్యలు

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



మంచిర్యాల బ్యూరో, జనవరి 20, ప్రజాపాలన : కావిడ్ నియంత్రణ దిశగా అన్ని శాఖల సమన్వయంతో పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కొవిడ్ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ గ్రామాల వారీగా, వార్డుల వారీగా టీం లను ఏర్పాటు చేసి శుక్రవారం నుండి ప్రతిరోజు 25 ఇండ్లలో ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, రెండవ డోస్ కొవిడ్ వ్యాక్సినేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ సౌకర్యంతో కొవిడ్ వార్డులను ఏర్పాటు చేసామని, జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రులు డాక్టర్లతో సమీక్ష చేయాలని, కొవిడ్ రోగులకు మంచి పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని తెలిపారు. పోలీసు శాఖ అధికారులు ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి మాట్లాడుతూ కొవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా గ్రామానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని, ఇంటింటి సర్వే బృందాలలో ఆశా వర్కర్, ఆరోగ్య కార్యకర్తలు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులు సమన్వయంతో ఇంటింటి జ్వరం సర్వేను విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఇంతవరకు కొవిడ్ తో మరణించిన వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం త్వరగా అందించేందుకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్థిక సహాయం మంజూరుకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, మీ-సేవ ద్వారా ధరఖాస్తు చేసుకున్న కేసులను కమిటీ వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కొవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. కొవిడ్ కేంద్రాలలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని, కొవిడ్ కేంద్రాలలో ఉన్న రోగులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి మాట్లాడుతూ జిల్లాలో కావిడ్ వ్యాక్సినేషన్ మొదటి డోస్ ప్రక్రియ పూర్తి స్థాయిలో జరిగిందని, రెండవ డోసు అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వ్యాక్సినేషన్ అందరికీ అందించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడంతో పాటు మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులో ఏర్పాటు చేసిన వైద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న 108 సిబ్బంది మనోహర్:వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్



బోనకల్, జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండలంలో రావినూతల గ్రామంలో శుభకార్యానికి వచ్చిన చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన నిడికొండ మారయ్య బోనకల్ వెళ్లి వస్తుండగా బ్రిడ్జి డౌన్ లో బండి స్కిడ్ అయ్యి పడిపోవడంతో తలకు కాళ్లకు బలమైన గాయాలు తగలడంతో వైరా నుంచి క్యాటరింగ్ చేసి వస్తున్న ఖమ్మం వాసులు బోనకల్ ప్రభుత్వ హాస్పటల్ కి తీసుకు రావడం జరిగింది. వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ అక్కడికి చేరుకుని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసితెలియజేయడం జరిగింది. అనంతరం 108 సిబ్బంది నంద్రు మనోహర్ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ సహకారంతో డ్యూటీలో లేకున్నా కానీ వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించడం జరిగింది. బాధితుడు నిడికొండ మారయ్య ను చికిత్స నిమిత్తం 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వివాహ వేడుకకు హాజరైన జిల్లా టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు



ఎర్రుపాలెం జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని పెద్దగోపవరం గ్రామంలో ఇనపనూరి రాజు శాలిని ల వివాహ వేడుకకు హాజరై నూతన వరుడును ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు. అనంతరం డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ మమతానురాగాలే తెరచాప గా ఆప్యాయతె ఆలంబనగా మీ సంసార నౌక సాగాలని, ఎప్పుడు సుఖ సంతోషాలతో నవ్వుతూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివాజీ, ముత్తయ్య, రత్నబాబు, శ్రీను పాల్గొన్నారు.

## వినియోగదారులందరికీ అందుబాటు ధరలో హర్ష టయోటా కార్లు

### హర్ష టయోటా ఫెస్టివల్ కౌంటర్ షోరూం మేనేజర్ సురేష్ కుమార్





వికారాబాద్ బ్యూరో 20 జనవరి ప్రజా పాలన : వినియోగదారులందరికీ హర్ష టయోటా ఫెస్టివల్ కౌంటర్లో వివిధ రకాల అందమైన రంగులలో కార్లు లభిస్తాయని షోరూం మేనేజర్ సురేష్ కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో హర్ష టయోటా ఫెస్టివల్ కౌంటర్ షోరూం ను వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల శివారెడ్డిపేట్ పిఎసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యం రెడ్డి కౌన్సిలర్ చిట్యాల అనంత రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టయోటా కార్లు సురక్షితం భద్రత నిర్వహణ ఖర్చు తక్కువతో పాటు ప్రపంచ స్థాయి ఉత్పత్తులలో ప్రథమ స్థానంలో ఉన్నదని పేర్కొన్నారు. టయోటా గ్లాంజా అర్బన్ క్రూజర్ ఇన్నోవా క్రిష్ట ఫార్చూన్ వెల్ఫేర్ క్యామ్రి వంటి రకాల కార్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటి ఎక్స్ షోరూం ధరలు 7 లక్షల 49 వేలు, 8 లక్షల 72 వేల 500, 19 లక్షల 11 వేలు, 33 లక్షల 89 వేలు, 89 లక్షల 90 వేలు, 41 లక్షల 70 వేల రూపాయలు ఉన్నాయని వివరించారు. బ్యాంకుల ద్వారా వినియోగదారులందరికీ ఆర్థిక రుణ వెసులుబాటు ఉంటుందని వివరించారు. ప్రభుత్వ కార్పోరేట్ ఉద్యోగస్తులు ఆకర్షణీయమైన డిస్కౌంట్ పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో టయోటా కార్ల సేల్స్ మేనేజర్ జైపాల్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ వెంకట్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సుభాన్ రెడ్డి ఎన్నెపల్లి షఫీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శివారెడ్డిపేట్ పీఏసీఎస చైర్మన్ మసనగారి ముత్యంరెడ్డి ఇన్నోవా గ్రాంజా ఆటో కారును షో రూం ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రప్రథమంగా కొనుగోలు చేశారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవ్

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్



వికారాబాద్ బ్యూరో 20 జనవరి ప్రజా పాలన : భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేశామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో భాగంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేస్తే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రధాన కూడలిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు, స్థానిక మున్సిపల్ గాంధీ పార్క్ లో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని తానే స్వయంగా నీటితో కడిగి శుభ్రం చేయడం జరిగిందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్రాలు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్ శ్రీదేవి, మున్సిపల్ డిఈ, మెప్మా వెంకటేష్, మెప్మా సిబ్బంది, ఆర్పిలు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, మేనేజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దానమ్మ దశదిన కర్మ కు హాజరైన జిల్లా టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు





ఎర్రుపాలెం జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన నంద్రు దానమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు గారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాహ్నవిని ఆశీర్వదించిన వీరమోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి..



తల్లాడ, జనవరి 20 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లిలో గ్రామంలో చిన్నారి యరమల జాహ్నవి ఓణీల అలంకరణ వేడుక గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు, తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డమ్ వీరమోహన్ రెడ్డి, కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, దీవించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ లో ఆక్రమణల తొలగింపు



ఖమ్మం: డ్రైనేజీ నిర్మాణంలో అధికారులు చెప్పిన 55 అడుగులు డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టకుండా రోడ్డు నుంచి 50 అడుగుల దూరంలో డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టడాన్ని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు కొంతమంది ప్రజాప్రతినిధులు అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా డ్రైనేజీ నిర్మాణాన్ని 50 అడుగుల చేపట్టడాన్ని వ్యతిరేకించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పై డ్రైనేజీ నిర్మించడాన్ని వ్యతిరేకించారు .మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ కర్నాటి నందిని, 8 వార్డు కౌన్సిలర్ కన్నెగంటి సునిత ,మూడో వార్డు కౌన్సిలర్ ఏదునూరి పద్మజా డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం అడ్డుకున్నారు. 50 అడుగుల దూరంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పై డ్రైనేజీ నిర్మాణం వద్దు 55 అడుగుల దూరం తోనే నిర్మాణం చేపట్టాలని ఆందోళన చేశారు త్రా గు నీ రు మ డ్రైనేజీ నిర్మాణం చేపడతారు, 55 అడుగులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అందరికీ ఓకేనా న్యాయం ఉండాలి అని అధికారులకు రాంబాబు తెలిపారు .స్థానిక రింగ్ రోడ్డు వద్దకు పెద్ద ఎత్తున మున్సిపాలిటీ ప్రజలు చేరుకుని అధికారుల తీరును మున్సిపాలిటీ కమిషనర్ విధానాన్ని వ్యతిరేకించారు .భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 55 అడుగుల దూరంలోనే డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని కొంతమంది రాజకీయ స్వార్థాల కోసం 50 అడుగులు నిర్మాణం చేపడతామని అధికారులు తెలపండం పట్ల ప్రజలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు..ఆర్ అండ్ బి మిషన్ భగీరథ అధికారులు మాట్లాడుతూ తొలుత 55 అడుగులు డ్రైనేజీ నిర్మాణానికి నిర్ధరించడం జరిగింది, మున్సిపల్ కమిషనర్ 50 అడుగుల లోనే చేపట్టాలని అనడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, 55 అడుగుల లొ డ్రైనేజీ నిర్మిస్తే బాగుంటుంది అని కొంతమంది ప్రజా ప్రతినిధులు ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా అధికారులతో మాట్లాడి 55 అడుగుల లో డ్రైనేజీ చేపట్టేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారుతెలిపారు

## ఎర్రుపాలెం మండల ప్రజలకు కరోనా జాగ్రత్తలు వైద్యాధికారి డాక్టర్ రాజు...

ఎర్రుపాలెం జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గ్రామ ప్రజలు కరోనాతో జాగ్రత్తగా ఉండాలని విధిగా అందరూ మాస్కు పెట్టుకొని తిరగాలని, సరైన సమయంలో కరోనా టీకాలు వేయించుకోవాలని, జ్వరం జలుబు దగ్గు ఉన్నటువంటి వారు కరోనా పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రాజు పేర్కొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు చావా రామకృష్ణ...



ఎర్రుపాలెం జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని శఖునవీడు గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్.ఎం.పి డాక్టర్ ఊట్కూరు రామారావు కుమార్తె వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించిన మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో శఖునవీడు సర్పంచ్ ఎర్రమల భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకోటయ్య, కుడుముల జాన్ రెడ్డి పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 21, జనవరి 2022**


## కుల మతాల కురుక్షేత్రం యూపీ!

కుల,మత సమీకరణలే అనాదిగా ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తూ వచ్చాయి. ముఖ్యంగా ముస్లింలు, బ్రాహ్మణులు, దళితులను ప్రసన్నం చేసుకోగలిగితే అధికార పీఠానికి రాచబాట పడినట్లే. ఇదివరకటికన్నా మరింత స్పష్టంగా కనిపిస్తున్న దృశ్యమిది. ప్రత్యేకించి రాష్ట్ర జనాభాలోను, ఓట్లలోను 20 శాతం లేదా అంతకుమించి ఉన్న ముస్లింల మద్దతు ఆయా పార్టీల జయాపజయాలను ఏమేరకు ప్రభావితం చేస్తుందో తెలుసుకున్నప్పుడు, వారి వెంబడి రాజకీయపక్షాలు ఎందుకు పరుగులు తీస్తున్నాయో అర్థమవుతుంది. ఆసియాలోని అత్యంత పురాతనమైన, అతి పెద్ద ఇస్లామిక్ పీఠాల్లో ఒకటైన దేవ్‌బంద్ దారుల్‌ఉలూమ్ మాట ముస్లింలకు శిరోధార్యం కనుక వివిధ రాజకీయపక్షాలు దాని చల్లనిచూపు కోసం వెంపర్లాడుతుంటాయి. 2009 లోక్‌సభ ఎన్నికల విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించాలి. సమాజ్‌వాది పార్టీ అధినేత ములాయంసింగ్ యాదవ్, తన సన్నిహిత సహచరుడు, అత్యంత నమ్మకస్తుడైన అమర్‌సింగ్‌ను దూతగా పంపినప్పుడు దారుల్‌ఉలూమ్ తలుపులు సైతం తెరుచుకోలేదు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేతకు బాధ్యుడైన కల్యాణ్‌సింగ్‌తో జట్టుకట్టినందుకు అమర్‌సింగ్‌కు జరిగిన పరాభవమిది. దాంతో తీవ్రంగా కలత చెందిన ములాయం, స్థానిక సమాజ్‌వాది నాయకుడి సహకారంతో దేవ్‌బంద్ ఇస్లామిక్ మతగురువుతో భేటీ కాగలిగారు. అయినా ఫలితం లేకపోయింది. తరువాత జరిగిన ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్ అద్భుత విజయాలు నమోదు చేసింది. ముస్లింలు దారుల్‌ఉలూమ్ మాట వినలేదా, లేక దారుల్‌ఉలూమ్ అందించిన సంకేతాల ఆధారంగానే సమాజ్‌వాదికి కాకుండా కాంగ్రెస్‌కు ఓటు వేశారా అన్నది కచ్చితంగా చెప్పలేకపోయినా దారుల్‌ఉలూమ్ ముందు చేయి చాచినప్పటికీ ముస్లిం ఓట్ల భిక్ష లభించగలదన్న హామీ లేని నేపథ్యంలో తరువాతి కాలంలో ఆ సంస్థ రాజకీయ ప్రాధాన్యం చాలావరకు తగ్గిపోయింది. అయినా దాన్ని పూర్తిగా తీసిపారేసే పరిస్థితి మాత్రం లేదు. 2007 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో 403 సీట్లలో 206 గెలుచుకుని మాయావతి విజయకేతనం ఎగురవేసినాబీ 2009 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుని యూపీలో 22 సీట్లు కైవసం చేసుకోగలిగినాబీ 2012 ఎన్నికలలో సమాజ్‌వాది పార్టీ అత్యద్భుత విజయాలు నమోదు చేసి, 224 సీట్లతో యూపీ పీఠమెక్కగలిగినా... ఆ విజయాలన్నింటిలో ముస్లిం ఓట్లదే కీలకపాత్ర. ఉత్తరప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లోనూ ముస్లింలు చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉన్నారు. రుహెల్‌ఖండ్ (35 శాతం), పశ్చిమ యూపీ (32 శాతం), అవధ్ (17 శాతం), పూర్వాంచల్ (16 శాతం), దోవబ్ (12 శాతం), బుందేల్‌ఖండ్ (ఏడు శాతం)లలో అనేక నియోజకవర్గాలలో వారిదే ప్రాబల్యం. మరింత స్పష్టంగా చెప్పాలంటే, యూపీలోని 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముస్లింలు 40 శాతానికి పైగానే ఉన్నారు. మరో 43 సీట్లలో వారి సంఖ్య 30 నుంచి 40 శాతం దాకా, తొమ్మిది నియోజకవర్గాల్లో 55 శాతం దాకా ఉంటుంది. ముస్లింలు కేవలం తమ ఓట్లతోనే 30 సీట్లు గెలుచుకునే అవకాశాలు ఉన్నాయి. మొత్తమ్మీద 170కి పైగా నియోజకవర్గాల్లో పార్టీల తలరాతల్ని తిరగరాయగల సామర్థ్యం వారి సొంతం. కాంగ్రెస్, బీఎస్పీల పోరాటం, ఆరాటం ఉనికి కోసమే పరిమితమైన తరుణంలో పక్కా ముస్లిం పార్టీ మజ్లిస్ రంగంలో ఉన్నప్పటికీ, బీజేపీని సమర్థంగా ఎదుర్కొనే సత్తా కలిగిన సమాజ్‌వాది పార్టీకే ఈసారి ముస్లింలంతా గంపగుత్తగా ఓటువేసే సూచనలు ఉన్నాయి. బహుశా, అంతకుమించి మార్గం లేదు కనుక అందుకు భిన్నంగా జరగకపోవచ్చు. ఉత్తరప్రదేశ్ సామాజిక, రాజకీయ రంగాల్లో దశాబ్దాలుగా తమ ప్రాధాన్యాన్ని చాటుకుంటున్న బ్రాహ్మణ సామాజికవర్గం ఈసారి ఎన్నికల్లోనూ తనదైన ముద్ర వేసే అవకాశాలు సుస్పష్టం. జాతవ్‌లు, యాదవుల తరువాత హిందువుల్లో బ్రాహ్మణ ఓటర్లదే సంఖ్యాధిక్యత. ముఖ్యంగా అవధ్, యూపీ తూర్పు ప్రాంతాల్లో ఈ సామాజికవర్గానికి గట్టి పట్టు ఉంది. రాష్ట్ర జనాభాలో 12 శాతం మేరకు బ్రాహ్మణులు ఉండగా, తూర్పు యూపీలో బ్రాహ్మణ ఓటర్ల సంఖ్య 20 శాతానికి పైమాటే. మండల్, మందిర్ రాజకీయాలు తెరమీదకు వచ్చేదాకా కాంగ్రెస్‌నే అంటిపెట్టుకున్న బ్రాహ్మణులు, తరువాత బీజేపీ వైపు మొగ్గుచూపారు. వాస్తవంలో కాషాయదళానికి గట్టి ఓటుబ్యాంకుగా కూడా మారారు. కానీ, వారు ఎప్పటికీ ఏదో ఒక పక్షం వైపే ఉంటారనడానికి లేదు. పరిస్థితుల్ని, అవసరాల్ని బట్టి విధేయతలు మారుతుంటాయి. యూపీ జనాభాలో సుమారు ఏడు శాతం వరకు ఉన్న ఠాకూర్‌లు బ్రాహ్మణులకు బద్ధవ్యతిరేక వర్గం. వరుస వెంబడి ప్రధానమంత్రులుగా పనిచేసిన వీపీ సింగ్, చంద్రశేఖర్‌లే కాదు, యోగి ఆదిత్యనాథ్ సహా అయిదుగురు యూపీ సీఎంలూ ఈ సామాజికవర్గానికి చెందినవారే. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవన్న మాట నిజమే కానీ, హిందుత్వ రాజకీయాల ఉధృతి పుణ్యమా అని బ్రాహ్మణులు ఉన్న పళాన బీజేపీ తెప్ప తగలేసి కాంగ్రెస్ లేదా ఎస్పీ పంచన చేరే అవకాశాలు మాత్రం అంతగా కనిపించడం లేదు. యాదవేతర ఓబీసీలు యూపీలో మరో కీలకమైన సామాజిక సమీకరణం. ఈ వర్గానికి చెందిన కుర్మీ, మోర్య, కశ్యప, సైనీ, సాహు తదితరులు యూపీ జనాభాలో 35 శాతం వరకు ఉన్నారు. మండల్ ఉద్యమం తరువాత సమాజ్‌వాది సహా సోషలిస్టు పార్టీల శిబిరంలో చేరిన ఈ వర్గాలు, తరవాతి కాలంలో బీజేపీ పక్షాన నిలిచాయి. ఈసారీ పరిస్థితిలో మార్పు ఉండకపోవచ్చు. ఇటీవలి రైతుఉద్యమం నేపథ్యంలో ఒక్కసారిగా పతాక శీర్షికలకు ఎక్కిన జాట్‌లు, ప్రధానంగా వ్యవసాయమే వృత్తిగా ఎదిగి పలురంగాల్లో ప్రాబల్యం చాటుకుంటున్నారు. యూపీ జనాభాలో వారి సంఖ్య రెండు శాతమే అయినప్పటికీ, ఇతర కులవర్గాలను ప్రభావితం చేసే శక్తిసామర్థ్యాలు ఉన్నందువల్లే జాట్లను సైతం ఎవ్వరూ తేలిగ్గా తీసుకోవడం లేదు. "ఠాకూర్, బ్రాహ్మణ్, బనియా చోర్ బాకీ సబ్ హై డీఎస్4 (దళిత్ శోషిత్ సమాజ్ సంఘర్ష్ సమితి)" అంటూ 1981లో కాన్షీరాం స్థాపించిన బహుజన సమాజ్‌వాది పార్టీకి, ఆయన తదుపరి సారథ్యం వహిస్తున్న మాయావతి అనూహ్య రీతిలో, అద్భుత స్థాయిలో దళిత, ముస్లిం, బ్రాహ్మణ సమీకరణాన్ని రూపొందించి, 2007లో సంచలనాత్మక విజయం సాధించి, యూపీ సీఎంగా చరిత్ర సృష్టించినప్పటికీ తరువాత ఎందుకో పట్టు నిలుపుకోలేకపోయారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేల్లో 19 మంది పార్టీలు మారిపోగా, చివరకు ముగ్గురే మిగిలారు. దరిమిలా పార్టీని తిరిగి పట్టాలకెక్కించే కార్యక్రమానికి ఆమె దాదాపు నీళ్లు వదిలేశారు. తాజా ఎన్నికల్లో పోటీకి సైతం సిద్ధపడకుండా ఆమె తెరమరుగవుతున్న పరిస్థితుల్లో, ఇన్నాళ్లూ ఆమెకు అండగా నిలిచిన దళితులు ఇప్పుడు ఎవరి పక్షాన నిలుస్తారన్నది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. యూపీలోని మొత్తం ఓటర్లలో దళితులు 21 శాతం వరకు ఉన్నారు. వారిలో మాయావతి సొంత కులమైన జాతవ్‌లు సగానికి పైబడే ఉంటారు. జాతవ్‌లు, బ్రాహ్మణులకే మాయావతి ప్రాధాన్యం ఇస్తూ వచ్చారని జాతవేతర దళితులు ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వాల్మీకి, సోన్‌కార్, పాసి, కోరి సహా 60 జాతవేతర దళిత కులాలవారు ఏ పార్టీకి జైకొడతారన్నది అంతుపట్టకుండా ఉంది. బీఎస్పీ గట్టి పోటీదారు కాని నేపథ్యంలో దళిత ఓట్లు భారీగా చీలిపోయే సంకేతాలు కనిపిస్తున్నాయి. భారతీయ జనతాపార్టీ మరోసారి హిందుత్వ అజెండాను భుజానికెత్తుకున్న తరుణంలో సమాజ్‌వాది పార్టీ కనుక ముస్లింలు, దళితులను పెద్దయెత్తున ఆకర్షించగలిగితే పోరాటం హోరాహోరీగా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏవిధంగా చూసినా, ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు జరుగుతున్నది కులమతాల కురుక్షేత్ర సంగ్రామమే!

# అందరికీ కనీస వివాహ వయసు 18



మహిళల వివాహ వయసు కనీస పరిమితిని 18 నుండి 21 ఏళ్ళకు పెంచాలన్న చట్ట సవరణను మోడీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇప్పుడు ఆ ప్రతిపాదన పార్లమెంటు స్టాండింగ్ కమిటీ పరిశీలనలో ఉంది. ఈ సవరణను సమర్ధించుకుంటూ ప్రభుత్వం చేస్తున్న వాదనలను, వాటి డొల్లతనాన్ని పరిశీలిద్దాం. వాదన నెం.1: మగవారికి కనీస వయసు 21 సంవత్సరాలు ఉన్నప్పుడు ఆడవారికి కూడా 21 కనీస వయసుగా ఉండాలి. అప్పుడే లైంగిక సమానత్వం ఏర్పడుతుంది. సమాధానం: ఈ దేశంలో 18 ఏళ్ళు నిండిన వారు యుక్త వయస్కులుగా పరిగణించబడతారు. వాళ్ళకి ఓటు హక్కు కూడా వస్తుంది. తమని పాలించే ప్రభుత్వాన్ని ఎన్నుకోగలిగినవారు తమ జీవిత భాగస్వామిని ఎంచుకోలేరా? లా కమిషన్ 2008లో ఇచ్చిన నివేదికలో వివాహ కనీస వయసు అబ్బాయిలకు, అమ్మాయిలకు ఒకటే ఉండాలని చెప్పింది. పెళ్ళి చేసుకునే వారిద్దరిలో అబ్బాయి వయసు అమ్మాయి వయసు కన్నా ఎక్కువగా ఉండాలన్న వాదనకు శాస్త్రీయత గాని హేతుబద్ధత గాని లేదని లా కమిషన్ తెలిపింది. మహిళలపై అన్ని రకాల వివక్షతనూ అంతం చేయాలని కోరుతూ నిర్వహించిన అంతర్జాతీయ వేదిక కూడా 18 ఏళ్ళు వివాహానికి కనీస వయసుగా ఉండాలని సిఫార్సు చేసింది. అందుచేత వివాహ కనీస వయసు స్త్రీ, పురుషులిరువురికీ సమానంగా, 18 ఏళ్ళు ఉండాలి. వాదన నెం.2: 21 సంవత్సరాలకు కనీస వయసు పెంచడం వలన పుట్టే బిడ్డల ఆరోగ్యం మెరుగౌతుంది.

సమాధానం: 19 ఏళ్ళ లోపు వయసున్న తల్లిదండ్రులకు పుట్టిన బిడ్డల ఎదుగుదల సవ్యంగా ఉండదని, తక్కువ బరువుతో ఉంటారని అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఐతే, పుట్టిన దగ్గర నుంచీ ఆడపిల్లలు సరైన పోషణ లేక బలహీనంగా ఉంటూ, వివాహం అయిన తర్వాత 21 ఏళ్ళ వయసులో బిడ్డను కంటే ఆ బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందా? శిశు మరణాలు, ప్రసూతి మరణాలు తగ్గిపోతాయా? ప్రభుత్వం నిజంగా దేశంలో పుట్టే సంతానం ఆరోగ్యంగా, బలంగా ఉండాలని, మాతా, శిశు మరణాలు తగ్గాలని భావిస్తే అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించే బడ్జెట్ ను ప్రతీ ఏడూ ఎందుకు తగ్గించేస్తోంది? ఎందుకు తగినన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదు? అక్కడ అక్కడ ప్రసూతి సౌకర్యాలను ఎందుకు కల్పించడం లేదు? ప్రసవానంతరం చెల్లించే రూ.6,000 సహాయం విషయంలో షరతులను ఎందుకు విధిస్తున్నారు? మహిళల స్వాస్థ్యత, గర్భిణీ స్త్రీల సంక్షేమం చూసే అంగన్వాడీలను ఆశాలను ఎందుకు ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం లేదు ?కనుక బిడ్డలు ఆరోగ్యంగా పుట్టాలంటే ఆడవారికి పౌష్టికాహారాన్ని అందేటట్టు గ్యారంటీ చేయడం పరిష్కారం అవుతుంది తప్ప....కనీస వివాహ వయసును పెంచడం కాదు. వాదన నెం:3: చట్టపరంగా వివాహ కనీస వయసును 21కి పెంచడం వలన తల్లిదండ్రులు ఆడపిల్లల ఆరోగ్యం పట్ల, చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. సమాధానం: అలా చట్టాన్ని మార్చినందువలన 21 ఏళ్ళ లోపు జరిగిన వివాహాలన్నీ చట్టవిరుద్ధం అవుతాయి. బాల్య వివాహాలుగా పరిగణింపబడతాయి. వారికి పుట్టిన సంతానం చట్టపరమైన గుర్తింపు పొందదు. చట్టపరమైన రక్షణలు ఏవీ ఆ కుటుంబాలకు గాని, వారి సంతానానికిగాని లభించవు. ప్రభుత్వ కుటుంబ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడానికి వారికి అర్హత ఉండదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే (1) విద్యా హక్కు చట్టాన్ని సవరించి 18 సంవత్సరాల వరకూ ఉచిత విద్య పొందే హక్కు కల్పించాలి. కెజి నుండి పిజి దాకా ఉచిత విద్య అందించాలి. (2) ఉన్నత విద్య అభ్యసించే అమ్మాయిలకు అవకాశాలను, ప్రోత్సాహకాలను బాగా పెంచాలి. (3) తమకు బలవంతంగా వివాహం తలపెడుతున్నారని ఫిర్యాదు చేసే యువతీ యువకులకు చట్టపరమైన సహాయాన్ని అందించాలి. బలవంతంగా లింగమార్పిడికై వత్తిడి చేస్తున్నారంటూ ఎల్‌జిబిటిక్యు ల నుండి వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకుని వారికి తగిన రక్షణ కల్పించాలి. కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు, సగోత్రీకుల మధ్య వివాహాలు చేసుకోదలిస్తే వారికి రక్షణ కల్పించాలి. స్వలింగ సంబంధాలు ఏర్పరచుకోదలచిన వారికి రక్షణ ఇవ్వాలి. వాదన నెం.4: వివాహ వయసు ఆలస్యం చేయడం వలన మహిళా సాధికారత సాధ్యపడుతుంది. సమాధానం: జాతీయ కుటుంబ సర్వే ప్రకారం వివాహితులైన మహిళల్లో 60 శాతం మంది వారికి నచ్చిన నిర్ణయాలను తీసుకోలేకపోతున్నారు. బజారుకు పోవడం వంటి చిన్న విషయం మొదలుకుని బిడ్డని కనాలా, వద్దా అనే నిర్ణయం వరకూ ఆడవాళ్ళకి నిర్ణయాధికారం ఉండడం లేదు. కోర్టులకు వస్తున్న మానభంగం కేసుల్లో 40 శాతం ఫిర్యాదులు తల్లిదండ్రుల నుంచి వస్తున్నాయి. తమ ఆమోదం లేకుండా పిల్లలు పెళ్ళి చేసుకున్న సందర్భాల్లో వారి తల్లిదండ్రులు ఇటువంటి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ తర్వాత అమ్మాయి తల్లిదండ్రుల అధీనంలో గాని, పోలీసుల అధీనంలో గాని ఉండి వారి వేధింపులకు లోనవుతుంది. తన భర్తను కలుసుకునే హక్కు ఆమెకు ఉండడం లేదు. ఇక కులాంతర, మతాంతర వివాహాల విషయంలో రాజకీయ శక్తుల దాడులకు, అరాచకాలకు ఆ దంపతులు బలవుతున్నారు. ఈ నేపథ్యంలో వివాహపు కనీస వయసును 18 నుంచి 21కి పెంచితే యుక్త వయసులో ఉండే మహిళకు తన ఇష్టప్రకారం జీవిత భాగస్వామిని ఎంచుకునే వీలుండదు. అంటే మహిళా సాధికారత రాదు సరికదా ఉన్నది కోల్పోతుంది. ఆ విధంగా యుక్త వయసు వచ్చాక మహిళకున్న స్వేచ్ఛ-జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ-హరించబడుతుంది. బాల్య వివాహాలు ఎక్కువగా గ్రామీణ పేద కుటుంబాల్లో జరుగుతూంటాయి. కనీస వివాహ వయసు 18 ఏళ్ళుగా ఉన్న ప్రస్తుత కాలంలోనూ ఈ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. ఇప్పుడు అది 21కి పెరిగితే ఆ పేదలే ఎక్కువగా శిక్షలకు గురవుతారు. వాదన నెం.5: ఈ చట్ట సవరణ ద్వారా చిన్న వయసులోనే గర్భాన్ని ధరించకుండా నిరోధించవచ్చు. సమాధానం: తమ జీవితాలకు సంబంధించిన నిర్ణయాలను తామే తీసుకోగలిగే విధంగా స్త్రీలకు వీలు కల్పించితే అప్పుడు మహిళల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి వీలవుతుంది. అప్పుడే చిన్న వయసులో గర్భధారణను కూడా నివారించవచ్చు. పెళ్ళి వయసు 18 అంటే దానర్థం 18 ఏళ్ళకే బిడ్డల్ని కనమని ఆమెపై పెద్దలు, లేదా భర్త బలవంతం చేయడం కాదు కదా. ప్రభుత్వం భద్రంగా అబార్షన్ చేయించుకునే సౌకర్యాలను, మహిళలకు సౌకర్యంగా ఉండే సంతాన నిరోధ పద్ధతులను ఎక్కువగా కల్పించాలి. మహిళలలో నిరుద్యోగం చాలా ఎక్కువగా ఉంది. ఆర్థికంగా మహిళలు స్వంత కాళ్ళ మీద నిలబడగలిగితే మహిళా సాధికారత పెరుగుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మహిళల ఉపాధి కల్పన మీద ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఆ పని చేయకుండా వివాహ వయసు కనీస స్థాయిని పెంచడం వంటి నిర్ణయాలు తీసుకుంటే దానివలన మహిళలకే నష్టం. 2019లో కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం దేశంలో సగటు వివాహ వయస్సు ఇప్పటికే 22.1 సంవత్సరాలుగా ఉంది.

దీనిని బట్టి చూసినా అసలు సమస్య వివాహ వయసు కాదని, మహిళలకు సాధికారత, ఆరోగ్యం, చదువు కల్పించి అసాంఘిక, అరాచక శక్తుల నుండి రక్షణ కల్పించడం అని అర్థం అవుతుంది. మోడీ ప్రభుత్వం ఆ విషయాల మీద దృష్టి పెట్టకుండా అసందర్భంగా వివాహ వయసును చర్చనీయాంశం చేయడం తన వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికేనని స్పష్టం అవుతోంది.

# స్వాతంత్ర్యోద్యమ చరిత్ర వక్రీకరణకు కాషాయం కుటిల యత్నాలు

దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను నిర్వహించడానికి సంబంధించి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనను జనవరి 11న ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) విడుదల చేసింది. బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం భారతీయులు సాగించిన పోరాటాన్ని వక్రీకరించడానికి, ఆ చరిత్రను తిరిగి రాయడానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవాలన్న మోడీ ప్రభుత్వ ఉద్దేశ్యం ఈ ప్రకటనలో స్పష్టంగా వ్యక్తమైంది. "ఈ స్వాతంత్ర్య ఉద్యమం కేవలం బ్రిటీష్ పాలనకే పరిమితం కాలేదు. అంతకు ముందు కూడా భారతదేశం దాస్య పాలనలో సాగింది" అని ఆ ప్రకటన పేర్కొంది. ఈనాడు వున్న భారత ఉపఖండం భౌగోళిక మ్యాప్ గతంలో వివిధ రాజ్యాలుగా విభజించబడి వుంది. వాటిని బ్రిటీష్ వారు సంస్థానాలని పిలిచేవారు. బ్రిటీష్ వారిని పారద్రోలి, దేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత 650కి పైగా ఇటువంటి సంస్థానాలన్నీ యూనియన్ ఆఫ్ ఇండియాగా ఒక్క చోటకు చేర్చారు. దీన్ని ప్రాతిపదికగా చేసుకునే రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీ భారత రాజ్యాంగాన్ని రూపొందించింది. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం లభించిన రెండున్నరేళ్ళ తర్వాత 1950లో ఈ రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా లౌకిక, ప్రజాతంత్ర, భారత రిపబ్లిక్ ఏర్పడినట్లు ప్రకటించారు. బ్రిటీష్ వలస పాలనను విజయవంతంగా ఓడించిన తర్వాత భారతదేశం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది.

ఆ రకంగా, మహత్తరంగా సాగిన ఈ స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములు కాని ఆర్‌ఎస్‌ఎస్, హిందూత్వ భావజాలపు పూర్వీకులు వంటి వారు - భారతీయులందరూ వారి కుల, మతాలతో నిమిత్తం లేకుండా, మనకు స్వాతంత్ర్యం సాధించడానికి, ఈ లౌకిక, ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను సాధించడానికి చేసిన అపారమైన త్యాగాలన్నింటినీ పూర్తిగా విస్మరించారని స్పష్టమైంది. మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటంగా పేర్కొనే 1857 తిరుగుబాటుకు స్వామి వివేకానంద, రమణ మహర్షి వంటి వారు స్ఫూర్తినిచ్చారని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రకటన పేర్కొంది. కానీ స్వామి వివేకానంద 1863లో జన్మించగా, రమణ మహర్షి 1879లో జన్మించారు. కాబట్టి, వారు 1857 తిరుగుబాటుకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని చెప్పుకోవడం హాస్యాస్పదం తప్ప మరొకటి కాదు. 1857లో వచ్చిన గదర్ పోరాటం భారత ప్రజలు సాగించిన ఐక్య తిరుగుబాటు. ఇందులో హిందువులు, ముస్లింలు ఇరువురూ ప్రముఖంగా పాత్ర పోషించారు. ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, తాంతియా తోపే, 1857 పోరాటంలో పాల్గొన్న ఇతర నేతలు అందరూ కలిసి బ్రిటీష్ వారి నుండి మనకు స్వాతంత్ర్యం లభించిందని పేర్కొంటూ మొఘల్ పాలకుడు బహదూర్ షా జాఫర్ పేరు పెట్టిన ఎర్రకోట బురుజుల నుండి స్వతంత్ర భారతదేశాన్ని ప్రకటించారు. ఆర్‌ఎస్‌ఎస్ భాషలో చెప్పాలంటే మొఘల్ పాలకుడు బహదూర్ షా జాఫర్‌ను 'బాబర్ కీ అలద్'గా ఎద్దేవా చేస్తారు. ముస్లింలను ఊచకోత కోయాలంటూ ధర్మ సంసద్ సమావేశాల్లో రెచ్చగొట్టేలా పిలుపులివ్వడం, అసభ్యకరమైన యాప్‌లతో సోషల్ మీడియాలో ముస్లిం మహిళలను లక్ష్యంగా చేసుకోవడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలు 80:20 శాతం (ఉత్తరప్రదేశ్‌లో ముస్లిం జనాభా దాదాపు 19 శాతం) మధ్య జరిగే పోటీ అని యు.పి ముఖ్యమంత్రి ప్రకటించడం ఇటువంటి ద్వేషపూరిత ప్రచారాన్ని చూస్తుంటే భారత రిపబ్లిక్ ప్రజాస్వామ్య స్వభావాన్ని మార్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్, మోడీ ప్రభుత్వానికి గల ఉద్దేశ్యాలు స్పష్టంగా వెల్లడవుతున్నాయి.

భారత రాజ్యాంగంలో పేర్కొన్న భారత రిపబ్లిక్ లౌకిక, ప్రజాస్వామ్య స్వభావాన్ని మార్చి, ఆ స్థానంలో క్రూరమైన, అసహనంతో కూడిన ఫాసిస్టు 'హిందూత్వ రాష్ట్ర'ను ఏర్పాటు చేయాలన్న వారి నీచపుటెత్తుగడలు స్పష్టమయ్యాయి. స్వాతంత్ర్యం కోసం భారత ప్రజలు సాగించిన మహత్తర పోరాటానికి ఇది పూర్తి వ్యతిరేకంగా వుంది.

''అజ్ఞాతంలో వున్న స్వాతంత్ర్య సమరయోధుల పైకి అందరి దృష్టిని మరల్చాలనే ఉద్దేశ్యంతోనే అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను ప్రారంభించినట్లు పిఐబి ప్రకటన పేర్కొంది. అయితే దీని వెనుక దుష్టపూరితమైన ఆలోచనలతో కూడిన ఎజెండా దాగుంది. వాస్తవానికి బ్రిటీష్ వారితో చేతులు కలిపి కుమ్మక్కైన ఆర్‌ఎస్‌ఎస్-హిందూత్వ శక్తులను స్వాతంత్ర్య పోరాట యోధులుగా చూపించడానికి జరిగే ప్రయత్నమే ఇది. చివరకు ఆర్‌ఎస్‌ఎస్ గురించి సానుభూతిగా రాసిన పుస్తకాల్లో (1987లో వాల్టర్ కె.ఆండర్సన్, శ్రీధర్ డి. దామ్లే రాసిన 'ది బ్రదర్‌హుడ్ ఇన్ శాఫ్రన్-తదితర పుస్తకాలు) కూడా స్వాతంత్ర్యోద్యమంలో ఆర్‌ఎస్‌ఎస్ లేకపోవడం గురించి, తదనుగుణంగా బ్రిటీష్ వారి నుండి ఆర్‌ఎస్‌ఎస్ కి లభించిన రాయితీల గురించి వివరంగా పేర్కొన్నారు. వాస్తవానికి, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా బాంబే హోం శాఖ "సంఘ్ ఉద్దేశ్యపూర్వకంగానే తనను తాను చట్టం పరిధిలో వుండేలా చూసుకుంది. ముఖ్యంగా, 1942 ఆగస్టులో చెలరేగిన అల్లర్లు, ఘర్షణల్లో పాల్గొనకుండా దూరాన్ని పాటించింది..." అని వ్యాఖ్యానించింది (1987లో రాసిన ఈ పుస్తకంలో 44వ పేజీలో ఆండర్సన్, డామ్లేలు ఉటంకించారు). 'హిందూత్వ రాష్ట్ర'ను స్థాపించాలన్న వారి ఆకాంక్ష కారణంగానే ఆర్‌ఎస్‌ఎస్, బ్రిటీష్ వారికి మిత్రపక్షంగా వుండేలా వ్యవహరించింది. బ్రిటీష్ వారితో కుమ్మక్కవడంపై ఇంతలా నిర్ధారణలతో కూడిన రికార్డు వున్నప్పటికీ, ఆర్‌ఎస్‌ఎస్ మాత్రం స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్రకు వ్యతిరేకంగా అసత్యాలను వ్యాప్తి చేయడంలో అలుపన్నదే లేకుండా పని చేస్తోంది. క్విట్ ఇండియా ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్రకు సంబంధించి, 1992 ఆగస్టు 9న దేశం 50వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో అప్పటి భారత రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ భారత పార్లమెంట్‌లో అర్ధరాత్రి జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, "కాన్పూర్, జంషెడ్‌పూర్, అహ్మదాబాద్‌లో మిల్లులపై పెద్ద ఎత్తున దాడులు జరిగిన తర్వాత, లండన్ లోని సెక్రటరీ ఆఫ్ స్టేట్‌కు 1942 సెప్టెంబరు 5న ఢిల్లీ నుండి ఒక లేఖ వెళ్ళిందని...భారత కమ్యూనిస్టు పార్టీ గురించి, ఆ పార్టీకి చెందిన పలువురు సభ్యుల వ్యవహార శైలి గురించి పేర్కొంటూ బ్రిటీష్ వ్యతిరేక విప్లవకారులతో కూడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని రుజువైంది." అని ఆ లేఖలో పేర్కొన్న వైనాన్ని రాష్ట్రపతి గుర్తు చేశారు.

# కోవిడ్ నియంత్రణకు ఇంటింటి సర్వే నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 20 జనవరి ప్రజా పాలన : కోవిడ్ నియంత్రణలో భాగంగా శుక్రవారం నుండి ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కోవిడ్ నియంత్రణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గ్రామాల వారీగా, వార్డుల వారీగా టీం లను ఏర్పాటు చేసి ప్రతిరోజు 25 ఇండ్లలో ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే టీంలలో సంబంధిత ఆశా వర్కర్/ ఏ.ఎన్.ఎం, మున్సిపల్/ గ్రామ పంచాయతి సిబ్బందితో టీంలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సర్వే టీంలు ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబంలో ఎవరైన దగ్గు, జ్వరంతో బాధపడుతున్నారా అడిగి తెలుసుకోవాలని, కోవిడ్ లక్షణాలతో బాధపడే వారుంటే వారిని గుర్తించి హోమ్ ఐసోలేషన్ కిట్ ను ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేస్తున్న హోమ్ ఐసోలేషన్ కిట్ లోని మందులు చాలా బాగా పనిచేస్తున్నాయని, 5 రోజులు వాడితే సరిపోతుందని ఆయన తెలిపారు. ఐసోలేషన్ కిట్ ఇచ్చిన వారిని సర్వే టింలు ప్రతిరోజు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. 5 రోజుల తర్వాత కూడా దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వారిని వెంటనే దగ్గరలోని ఆసుపత్రులలో చేర్పించాలని ఆదేశించారు. గత అనుభవంతో ఇంటింటి సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కోవిడ్ నియంత్రణకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు. రెండవ డోస్ కోవిడ్ వ్యాక్సినేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని, అదే విధంగా 15-17 సంవత్సరముల వారికి మొదటి డోస్ కోవిడ్ వ్యాక్సినేషన్, బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్హులైన వారందరికి వంద శాతం వ్యాక్సినేషన్ చేయించాలని అన్నారు. అలాగే ఫ్రంట్ లైన్ వారియర్స్ అందరికి బూస్టర్ డోస్ వేయించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కోవిడ్ ఓ.పి. సేవలను నిర్వహించాలని ఆదేశించారు. కోవిడ్ లక్షణాలున్న వారందరికి హోమ్ ఐసోలేషన్ కిట్స్ అందజేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కోవిడ్ టెస్టింగ్ కిట్స్, హోమ్ ఐసోలేషన్ కిట్స్, మందుల నిల్వలు ఉన్నాయని, లేనిచో వెంటనే ముందస్తుగా నిల్వ ఉంచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ సౌకర్యంతో కోవిడ్ వార్డులను ఏర్పాటు చేసామని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లతో రివ్యూ చేయాలని ఆదేశించారు. కోవిడ్ రోగులకు మంచి పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు. పోలిస్ కమిషనర్లు, పోలిస్ సూపరింటెండెంట్లు ప్రజలందరూ మాస్కులు ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా గ్రామానికి ఒక నోడల్ ఆఫిసర్ ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే టీంలలో ఆశా/ ఏ.ఎన్.ఎం.లతో గ్రామ పంచాయతి కార్యదర్శి, ఇతర అధికారుల సమన్వయంతో ఇంటింటి జ్వరం సర్వేను విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సోమేశ్ కుమార్ మాట్లాడుతూ ఇంతవరకు కోవిడ్ తో మరణించిన వారికి ప్రభుత్వం చెల్లించు ఎగ్జి గ్రేషియా (ఆర్థిక సహాయం) త్వరగా మంజూరు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎగ్జి గ్రేషియా మంజూరుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీలు ఉన్నవని అన్నారు. మీ సేవ ద్వారా ధరఖాస్తు చేసుకున్న కేసులను కమిటీ వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కోవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. కోవిడ్ సెంటర్లలో డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని అన్నారు. కోవిడ్ సెంటర్లలో ఉన్న రోగులకు పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ, జిల్లాలో మొదటి డోజ్ కోవిడ్ వాక్సినేషన్ పూర్తి చేయడం జరిగిందని, రెండవ డోజ్ కు అర్హులైన వారందరిని గుర్తించి వారికీ సెకండ్ డోజ్ వాక్సినేషన్ ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందన్నారు. తమ ఆదేశాల మేరకు టీంలు ఏర్పాటు చేసి ఇంటింటా జ్వరం సర్వే నిర్వహించడం చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ నిఖిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రయ్య, జడ్పీ సీఈఓ జానకీ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం కార్యదర్శి కుశన రాజన్న**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి) : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం రాష్ట్ర 3 వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 22, 25, తేదీలలో రంగారెడ్డి జిల్లా తుర్క యాంజలో జరగబోయే మహాసభలకు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలిట్ బ్యూరో సభ్యుడు భి,వి,రాఘవులు హాజరవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్షక, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం సిపిఎం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని పేదలపై జరిగే అన్యాయాలపై ప్రభుత్వ పక్షపాత వైఖరి పై, అండగా నిలుస్తుందని అనేక త్యాగాలు చేసిన చరిత్ర సిపిఎం పార్టీదే అన్నారు. ప్రజల రక్త మాంసాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి, ప్రభుత్వం అంబానీ లాంటి వాళ్లకు అమ్మేస్తున్నారని అన్నారు. ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న వైనం మనం అనుభవిస్తూన్నా మన్నారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఈ మహాసభలలో భవిష్యత్ పోరాటాలు రూపొందించుకోవడం జరుగుతుందని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, అల్లూరి లోకేష్ లు పాల్గొన్నారు.

## కామదేను ఖమ్మం రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గా నెల్లూరు వీరబాబు ఏకగ్రీవం



పాలేరు జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి :కామదేను ఖమ్మం రైతు ఉత్పత్తిదారుల లిమిటెడ్ కుతొలి చైర్మన్ గా నెల్లూరు వీరబాబు ఉ ఏకగ్రీవంగా ఎన్నికైనారు కంపెనీకి మొత్తం 15 మంది డైరెక్టర్స్ ఒక చైర్మన్ సభ్యుల చే ఏకగ్రీవంగా ఇంకో బడి నారు. ఈ కంపెనీ ప్రారంభించి స్వయంగా మార్కెటింగ్ చేసుకుని నూతన పద్ధతులతో స్వయంప్రతిపత్తి సాధించుకుంటాం కావలసిన సహాయ సహకారాలను సభ్యులందరికీ అందిస్తుంది. ప్రభుత్వం గుర్తింపుతో ప్రభుత్వ నిబంధనలతో అధికారుల సూచనలతో ఈ కంపెనీ రైతుల కొరకు ఏర్పడింది ఈ కంపెనీ తమ కార్యకలాపాలను పరిపాలన లావాదేవీలను కొనసాగించు కుంటూ తమ ప్రయత్నం ప్రారంభించింది జిల్లాలోని అతి పెద్ద రైతు ఉత్పత్తి దారుల సంఘం గా ఎదగాలని అందరూ డైరెక్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు ఆశాభావం వ్యక్తం చేశారు రైతులు సంఘటితంగా ఉండి నూతన వ్యవసాయ సాగు విధివిధానాలను లాభాలను అందిపుచ్చుకోవాలని వ్యవసాయ శాఖ సలహాలు సహకారం తీసుకుంటూ కంపెనీ అండగా ఉంటుందని తెలుపుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ నూతనంగా ఎన్నిక కాబడిన చైర్మన్ నెల్లూరు బాబు గారిని పలువురు అభినందించారు ఈ కంపెనీలో రైతులు అధిక సంఖ్యలో తను స్వతహాగా సభ్యులుగా చేరి ఈ సంస్థలు ముందుకు తీసుకోవలసిందిగా చైర్మన్ నెల్లూరు బాబు కోరారు వ్యవసాయ శాఖ నుండి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కంపెనీ ద్వారా రైతులు లబ్ధి పొందాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ విజయచంద్ర నేలకొండపల్లి వ్యవసాయ శాఖ అధికారి నారాయణ రావు తమ ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం చైర్మన్ వీరబాబు కూర్చుంటూ అభినందించారు.

## బురాన్పల్లి తండాలో భూమి చదును పనులను వేగవంతం చేయాలి

**వికారాబాద్ ఎంపిడిఓ మలుగ సత్తయ్య**



వికారాబాద్ బ్యూరో 20 జనవరి ప్రజా పాలన : ఉపాధి హామీ కూలీలతో భూమి చదును పనులను వేగవంతం చేయాలని వికారాబాద్ ఎంపీడీవో సత్తయ్య అన్నారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని బురాన్ పల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన బురాన్ పల్లి తండాలో గ్రామ సర్పంచ్ మమత సాయి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో భూమి చదును పనులు, నర్సరీ, కంపోస్టు షెడ్, వైకుంఠ ధామం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ భూమి చదును చేసే పనులకు 32 మంది ఉపాధి హామీ కూలీలు హాజరయ్యారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు. కూలీలు అందరూ సమయానికి వచ్చి తమ పనులు పూర్తి చేసుకుని ఇండ్లకు వెళ్లాలని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సి రాములు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత




జన్నారం రూరల్ జనవరి 20 ప్రజాపాలన : మండల కేంద్రంలోని గురువారం మధ్యాహ్నం అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లును మంచిర్యాల జిల్లా గనులు భూగర్భ శాఖ బాలు నాయక్ అదర్యంలో పట్టుకున్నారు, పట్టుకున్న ట్రాక్టర్లును స్థానిక పోలిస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్టు వారు తెలిపారు, ఈ సందర్భంగా ఎడి బాలు నాయక్ మాట్లాడుతూ ఇక అవసరం ఉన్న వారు స్థానిక తాహశిల్ధార్ గనులు భూగర్భ శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన, ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు

ఒంగోలు : ఫ్యాప్టో ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు , జగన్ ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని వ్యతిరేకిస్తూ, గురువారం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. జిల్లా నలుమూలల నుండి, ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనేందుకు, ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు తరలిరావడంతో వేలాదిమంది పోగయ్యారు. కనీసం ఆరు వేల మంది వరకు ఫ్యాప్టో సభ్యులు, ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారని అంచనా. ఈ ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేసేందుకు ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసినా బుజ్జగింపులు, బెదిరింపులకు పాల్పడినా ప్రభుత్వ ఉద్యోగులు ఏమాత్రం తగ్గలేదు. కలెక్టరేట్ నుండి వారు కదంతొక్కారు. పోలీసులు సైతం వారిని చూస్తూ ప్రేక్షకపాత్ర పోషించకతప్పలేదు. పీఆర్సీ కారణంగా జీతాలు పెరగకపోవడం అటుంచి, తగ్గుతాయనే ఆందోళన ప్రభుత్వ ఉద్యోగుల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్న నేపథ్యంలోనే వారంతా సమిష్టిగా సమర శంఖారావం పూరించారు. ఇదింకా ఏ మలుపులకు దారి తీస్తుందో చూడాలి.

## నోటిఫికేషన్ లేక నిరుద్యోగ యువత అవస్థలు

**బహుజన సాధికారత సంస్థ అధ్యక్షుడు గంధం పుల్లయ్య**



బోనకల్ ,జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి: బహుజన సాధికారత సంస్థ బోనకల్ మండల ఆధ్వర్యంలో గార్లపడు,గోవిందా పురం,లక్ష్మీపురం ,రావినూతల , బోనకల్ గ్రామాల లో వున్న నిరుద్యోగ యువత సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సాధికారత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం.పుల్లయ్య మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో నీళ్ళు ,నిధులు ,నియామకాల విషయంలో తెలంగాణ ప్రజలు మోసపోయారని ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,ఎంపీ అటువంటి స్థానాలు ఖాళీ అయితే వెంటనే ఎలక్షన్ కమీషన్ ఆశ్రయించి ఎలక్షన్స్ కండక్ట్ చేసుకొని రాజకీయ పదవులు ఏ విధంగా భర్తీ చేసుకుంటున్నారో అదే చిత్త శుద్ధి తో ఏన్నో యేళ్ళ నుంచి నోటిఫికేషన్ లేక నిరుద్యోగ యువత బాధ అనుభవిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఖాళీ గా వున్నా ఉద్యోగాల భర్తీ చేయాలని ఇ సంతకాల సేకరణ ను సైతం ప్రభుత్వ అధికారుల ,నాయకుల దృష్టి కి తీసుకు వెళ్తాం అని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మోదుగు. ప్రవీణ్,కళ్యాణ్, మనోజ్, బెన్నీ అనిల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థుల మహాగర్జనను విజయవంతం చేద్దాం: కూరపాటి ప్రభాకర్ మాదిగ



ఎర్రుపాలెం జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ మార్చిలో జరుగు పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందా క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు మార్చిలో జరుగు మాదిగ విద్యార్థి గర్జన విజయవంతం చేయాలని, ఎర్రుపాలెం మండలం పెద్ద గోపవరం గ్రామంలో 25 మందితో మాదిగ విద్యార్థుల గ్రామ కమిటీ నీ నియమించటం జరిగింది. భవిషత్తు పోరాటంలో మందా క్రిష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన పెద్ద గోపవరం మాదిగ విద్యార్థుల గ్రామ ( ఎం ఎస్ ఎఫ్ ) కమిటీ విజయవంతం చేయాలి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ మార్చిలో హైదరాబాదులో జరిగేటటువంటి మాదిగ విద్యార్థి గర్జనకు మండలం నుంచి అనేక మంది మాదిగ బిడ్డలు తరలిరావాలని, మంద కృష్ణ మాదిగ తల పెట్టినటువంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టీడీపీని మరింత బలోపేతంచేసేందుకు జనార్ధన్ చేస్తున్న కృషి స్ఫూర్తి దాయకం

చీరాల(ఒంగోలు) : పార్టీని కాపాడుకుంటూ, పార్టీకార్యకర్తలకు అండగాఉంటూ, క్షేత్రస్థాయిలో టీడీపీని మరింతబలోపేతంచేసేందుకు, టీడీపీ జిల్లాఅధ్యక్షులు దామచర్ల.జనార్ధన్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని, అన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,ఒంగోలును అభివృద్ధి పథంలో నడిపించిన ఘనచరిత్ర దామచర్ల జనార్ధన్ కే దక్కుతుందని, అదేవిధంగా పార్టీని జిల్లాలోనే నేటికి సమర్ధవంతంగా పార్టీని నడిపిస్తున్నారన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ జాగ్రత్తగా పార్టీ ని కాపాడుకుంటూ,పార్టీకార్యకర్తలకు అండగాఉంటూ, క్షేత్రస్థాయిలో టీడీపీని మరింతబలోపేతంచేసేందుకు జనార్ధన్ చేస్తున్న కృషి స్ఫూర్తి దాయకమన్నారు. ఈరోజు ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు కౌతవరపు జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుద్దంటి చంద్రమౌళి, సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, పార్టీ నాయకులు డేటా నాగేశ్వరరావు, సాయికిషోర్, తేజ, నాగేశ్వరరావు తదితరులు.

## మున్సిపాలిటీ లోని శానిటేషన్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి కోవిడ్ బూస్టర్ డోస్




ఇబ్రహీంపట్నం జనవరి తేది 20ప్రజాపాలన ప్రతినిధి : ఓమీక్రాన్ విజృంభిస్తున్న కారణంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని శానిటేషన్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి కోవిడ్ బూస్టర్ డోస్ వేయించడం జరిగింది చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో 115 మంది శానిటేషన్ సిబ్బంది కి మరియు మున్సిపల్ సిబ్బందికి కోవిడ్ బూస్టర్ వ్యాక్సినేషన్ మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు గారి ఆధ్వర్యంలో వేయించడం జరుగుతుంది. మరియు 60 సంవత్సరాలు పైబడిన ప్రజలందరూ కోవిడ్ బూస్టర్ డోస్ తీసుకోవాల్సిందిగా మనవి, పాల్గొన్నవారు మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ యూసఫ్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాల అందజేత



నస్పూర్, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : కారుణ్య నియామకాలలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో నియామకం పొందిన యువతి, యువకులకు ఏరియా జనరల్ మేనేజర్ యం.సురేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. గురువారం జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కారుణ్య నియామకాలు పొందిన 66 మంది యువతి, యువకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని, దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు. యువత గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో ఉద్యోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగాలు పొందిన కార్మికుల వారసులు కష్టపడి పని చేస్తూ సింగరేణి సంస్థకు అధిక లాభాలు తేవాలని కోరారు. అదే విధంగా వారి తల్లిదండ్రులను కూడా మంచిగా చూసుకోవాలని సూచించారు. సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ దిశానిర్దేశంలో సింగరేణి సంస్థ ప్రగతిపథంలో వెళ్తుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగంలో నైపుణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సీనియర్ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకుని ప్రమాద రహిత సింగరేణిగా శ్రీరాంపూర్ ఏరియాకు పేరుతేవాలని కోరారు. కారుణ్య నియామకాల ద్వారా ఇప్పటివరకు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో 2314 కారుణ్య నియామక పత్రాలను జారీ చేయడం జరిగిందని సింగరేణి వ్యాప్తంగా 7774 కారుణ్య నియామక పత్రాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం గుప్తా, డీజీఎం నికోలస్, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారుల సంఘం జాయింట్ సెక్రటరీ రాఘవేంద్రరావు, ఏరియా ఇంజనీర్ కుమార్ , ఏజీఎం ఫైనాన్స్ మురళిధర్, డిప్యూటీ పీఎం సుధర్శన్, సీనియర్ పివో లు రాజేశ్, శ్రీ కాంతారావు, ప్రకాష్ , జిఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ పీవీ రావు పాల్గొన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్లు భర్తి చేయాలి



జన్నారం రూరల్, జనవరి 20, ప్రజాపాలన: ప్రభుత్వ విభాగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల బర్తికి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేయాలని బిజేవైఎం జన్నారం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో అన్ని ఖాళీగా వున్న ఉద్యోగులను నోటిఫికేషన్లు ద్వారా పూర్తి చేయాలి, ఉద్యోగుల బర్తికి నిరుద్యోగులు కోటి ఆశలు పెట్టుకుని పోటి పరీక్షల కోసం శిక్షణ సైతం తీసుకు న్నార న్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కి సహకరించాలని ఎంపీ కి వినతిపత్రం.. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి -ప్రజా పాలన (జనవరి 20) : నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. గోపన్ పల్లి తాండ, ఎన్ టి ఆర్ నగర్ లలో నుతన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి, గచ్చిబౌలి డివిజన్ లోని గోపన్ పల్లి లోని మెట్లకుంటా చెరువు, నానక్ రాం గూడలోని భగీరమ్మ చెరువులను ఆధునికరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి తమవంతు కృషిచేయాలని వినతి పత్రంలో కోరాను అని డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నిత్యం పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొంటు అధికారుల దృష్టికి తీసుకెళ్తు పరిష్కారం కోసం తన శాయ శక్తుల కృషి చేస్తున్నానని గంగాధర్ రెడ్డి గారు చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, తాను ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు అని గంగాధర్ రెడ్డి తెలిపారు, కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి ,ఎన్టీఆర్ నగర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు బి విటల్ ,గోపనపల్లి వడెర సంఘం ప్రెసిడెంట్ అలకుంట శ్రీరామ్ ,ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగ సుబ్రహ్మణ్యం , సీనియర్ నాయకులు,దేవేందర్ రెడ్డి,హరీష్ శంకర్ యాదవ్,కిషన్ గౌలి,అరుణ్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,మన్నే రమేష్,రంగస్వామి,గోపాల్,జితేందర్ సింగ్ ,రాజు, శ్రీను, యాదగిరి, నరేందర్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న డి.ఎల్పీఓ అధికారిణి కనకదుర్గ...




సారంగాపూర్, జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర దేవాలయాన్ని జగిత్యాల డి.ఎల్పిఓ అధికారిణి కనుకదుర్గ స్వామిని దర్శనం చేసుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన కనకదుర్గను మండల రైతుబందు కన్వీనర్ కోల శ్రీనివాస్ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న పంచాయతీ కార్యదర్శులు సంతోష్ శ్రీనివాస్ అలయ పూజారులు కైలాసం మధు రజినీకాంత్ రవి సిబ్బంది స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు ఇంటింటింకి వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, జనవరి, 20 ( ప్రజాపాలన ప్రతినిధి): వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ సీఎంసహాయనిధి నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 14 మంది లబ్ధిదారులకు సుమారు 6.20 లక్షల విలువగల మంజూరైన చెక్కులను పట్టణంలోని 01, 04, 06, 07, 12, 15, 20, 40 వివిధ వార్డులలో నేరుగా ఇంటింటింకి వెళ్లి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు కొలగాని ప్రేమలత సత్యం, వల్లెపు రేణుక మోగిలి, కుసరి అనిల్, క్యాదాసు నవీన్, తోట మల్లికార్జున్, అవారి శివకేసరి బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావ్, కౌన్సిలర్లు , తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనాను జయించిన సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క



మధిర: జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధికరోనా పాజిటివ్ తో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందిన తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క గురువారం నెగటివ్ రావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. వైద్యుల సూచన ప్రకారం హైదరాబాద్ లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కరోనా నుంచి జయించినప్పటికీ నీరసంగా ఉండడంతో రెండు రోజుల పాటు ఇంట్లో ఉండి రెస్టు తీసుకుంటారు. తాను త్వరగా కరోనా నుంచి కోలుకోవాలని ఆకాంక్షించిన రాష్ట్ర ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు, మధిర నియోజవర్గ ప్రజలుకాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు మధిర నియోజవర్గ ప్రజలు మల్లు భట్టి విక్రమార్క లో కరోనా నుంచి నెగటివ్ రావటంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల కాంగ్రెస్ పిలుపు మేరకు కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో నియంత్రణకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించి కరోనాను కట్టడి చేయాలని సూచించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలో గడ్డమల్లయ్యగూడ గ్రామానికి చెందిన దండు జంగయ్య కి ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 60,000రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్రె మల్లేష్,గ్రామశాఖ అధ్యక్షులు అచ్చన బీరప్ప,వర్డ్ సభ్యులు రామలింగారెడ్డి,గ్రామశాఖ ఉపాధ్యక్షులు జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.ఆదిబట్ల మున్సిపాలిటీలోని బొంగ్లూర్ కి చెందిన ఎరుకల ఊహ కి ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 32,000రూపాయల సీఎం చెక్కును ఊహ తండ్రి చంద్రయ్య కి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పయిళ్ల శ్రీనివాస్ రెడ్డి,పల్లె సదానంద్ గౌడ,ఆదిభట్ల మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షులు పయిళ్ల తిరుమల్ రెడ్డి ,పల్లె దర్శన్ గౌడ్ ,ఆదిభట్ల మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ ఎరుకల ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతు బంధు సభ్యులు, ఎమ్మెల్సీ తాతామధు కి శుభాకాంక్షలు తెలిపిన చుంచు విజయ్ కుమార్



మధిర జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధిఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీగా గెలుపొంది నేడు ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ని ప్రమాణ స్వీకారం అనంతరం శాసనమండలి ప్రాంగణంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తో కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన జిల్లా రైతు బంధు సభ్యులు చుంచు విజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మధు ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన ఎన్నో పదవులు అలంకరించి ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. ఎమ్మెల్సీగా అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు ఉన్న మధు ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రజలు అభినందనలు తెలియపరిచారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను శాలువాతో సన్మానించిన కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వరుసగా రెండవసారి నియమితులైన సందర్భంగా ఆరుట్ల గ్రామ వాసికొంగర రాజిరెడ్డి ని కలసి శాలువాతో సన్మానించి న ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లో ఆరుట్ల గ్రామానికి మంచి పేరు ను అందించిన ఘనత రాజిరెడ్డి దక్కిందని ఆయన అన్నారు.అదే విధంగా మరింత ఉన్నతమైన పదవులకు చేసుకోవాలని ఆయన కోరారు.

## మండలంలో ఆరు కరోనా కేసులు నమోదు

### మండల ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ వైద్యురాలు సునితా

జన్నారం రూరల్ జనవరి 20 ప్రజాపాలన: మండల ప్రాథమిక ఆసుపత్రిలో అరు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని జన్నారం ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీతా తెలిపారు, గురువారం మధ్యాహ్నం జన్నారం ప్రాథమిక ఆసుపత్రిలో యాబై మందికి కరోనా పరీక్షలు చేశామని అమె అన్నారు, దీనిలో ఆరుగురికి కరోనా పాజిటివ్ గా గుర్తించడం జరిగిందని అమె తెలిపారు, మండలంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయని అన్నారు, ఈ నేపథ్యంలో మండల ప్రజలు మాస్కులు దరించి బౌతిక దూరం పాటిస్తూ నిబం దనాలు అనుసరించాలని అమె కోరారు, కాగా గత వారం రోజులుగా జిల్లా మంచిర్యాల మండలం జన్నారంలో సుమారు 21 కరోనా పాజిటివ్ కేసులు నమ్మెదయ్యాయన్నారు.

## వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి



ఇబ్రహీంపట్నం జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో మహేష్ బాబు మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి తెలియజేశారు. అదేవిధంగా రెండో డోస్ పూర్తి అయిన వాళ్లు ఆరు నెలలు గడిచిన తర్వాత ఉన్నవారు వ్యాక్సిన్ వేయించుకోవాలి అని ప్రజలకు కోరారు రెండో పూర్తి అయిన వాళ్ళు మూడో డోస్ వేయించుకోవాలనీ మండల పరిధిలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు మార్కులు దరించాలని డిస్టెన్స్ పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

చాకలివాళ్లు ఆలస్యంగా వస్తే వారి కోసం ఎదురు చూడ్డమే తప్ప పొయ్యి ముట్టించడం, స్నానాలు చేయడం అంటూ వుండదు. ప్రతి పండగకు ఇంట్లో చేసుకున్న ప్రత్యేక వంటలు ఇంటి చాకలి, మంగలి వాళ్లకు, మున్సిపల్, సఫాయి కార్మికులకు, బిచ్చగాళ్లకు తప్పనిసరిగా పెట్టేవారు. వాళ్లు హక్కుగా అడిగి తీసుకునేవారు. ఇంటి మంగళి వారు కూడా ఇలాగే ప్రతి పండగకు హక్కుగా అడిగి తీసుకునేవారు. ఎందుకో మంగళి వాళ్లు తొందరలోనే మానేశారు. చాకలివాళ్లు ఇప్పటికీ ఈ ఆనవాయితీని హక్కుగా కొనసాగిస్తున్నారు.

దీపావళికి కొద్ది రోజుల ముందు నుండి, దసరా వెళ్లాక వారం తరువాత పొటాష్‌తో ఇనుప చిన్న గనులతో పటాకలు పేల్చేవాళ్లం. ఆ తరువాత పిస్టల్ లాగా కొట్టే చిన్న స్టాప్‌లర్ సైజు మిషన్లు వచ్చాయి. ఎంత శబ్దమో అంత పొగ వస్తేనే గొప్ప పటాక కింద సంతోష పడేవాళ్లం. అదంతా విషవాయువని తెలియదు.

సంక్రాంతి పండగ పంటల పండగ. సంక్రాంతికి తెలంగాణలో సకినాలు (చక్కిలాలు) చేసుకోవడం ప్రత్యేకత. పాతబియ్యం లేదా తెల్ల జొన్నలు ఒకరోజు ముందు నానబెట్టి తెల్లవారి నీళ్లు ఒంపేసి పొడి బియ్యాన్ని, జొన్నలను రోకట్లో వేసి దంచి పిండి చేసే వాళ్లు. ఆ పిండిలో వాము, ఉప్పు, నువ్వులు కలిపి సకినాలు గుండ్రంగా మూడు, నాలుగు వరుసలు సేమ్యాల్లాగా పోస్తారు. పెద్ద కులాల వాళ్లు ఇంకా ఎక్కువ వరుసలు పోసుకుంటారు. చివరలో అమ్మ చకినాల పిండితో విసుర్రాయి, పలకలు కూడా పోసేది. చకినాలను రెండు, మూడు ఇళ్లవాళ్లు కలిసి పోస్తుంటారు. వారింటికి వీరు, వీరింటికి వారు వెళ్లి సహకరిస్తారు.

అప్పటి ఆటలు ఇప్పుడు లేవు. అప్పుడు చదువు కన్నా పాఠశాల ద్వారా లభ్యమయ్యే స్నేహాలు ఆటలు, పాటలు జాతీయ ఉద్యమాలలో ఊరేగింపుల ప్రభాత భేరీలు, క్లాస్‌రూం అలంకరణ, పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు విచిత్ర వేషధారణ పోటీలు 15, ఆగస్టుకు, 26, జనవరికి తప్పకుండా నిర్వహించి అదే రోజు బహుమతులు ఇచ్చే వాళ్లు. స్కూలు వార్షికోత్సవం పేరిట బహుమతులు వాయిదా వేసే వాళ్లు కాదు.

మాకు చెప్పులు వుండేవి కావు. ఎండాకాలంలో కాళ్లు బాగా కాలేవి. వానాకాలంలో బురదలో కాళ్లు నాని వేళ్ల సందులో పుండ్లు అయ్యేవి. ఏడాదికి సరిపడే ధాన్యాలను ఆయా సీజన్లలో ఒకే సారి కొని కుండల్లో నిల్వ చేసుకునే వాళ్లం. ఉల్లి గడ్డలను ఆరపోయడానికి చాలా స్థలం తీసుకునేది. ఎప్పుడు రెండు, మూడు కోళ్లలను సాదే వాళ్లం. పండుగలకు కోళ్లు కోసుకునే వాళ్లం. సంక్రాంతికి సకినాలు చేసుకునే వాళ్లం. దసరాకు మాంసం, గారెలు, కళ్లు, సారా తాగే వాళ్ళం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో సమావేశం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 (ప్రజాపాలన) : జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక రూపొందించి దాని ప్రకారం పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఐటీడీఏ పీవో అంకిత్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి తో కలిసి గిరిజన ప్రాంతాలలో అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఆ ప్రణాళికకు అనుగుణంగా అధికారులు పనిచేయాల్సి ఉంటుందని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలని, తిర్యాని మండలం లోని గుండాల, మంగి ప్రాంతాలలో కొత్త సబ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇది హెూనన్నా133 సెంటర్లలోకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరి వికాస పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలన్నారు. అడ ప్రాజెక్టులు విహారయాత్రకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో చేసే ప్రతి పనికి గ్రామ సభలు నిర్వహించి అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ, వైద్యాధికారి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## కోటి 80లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి – ప్రజా పాలన (జనవరి 20) :హాఫీజ్ పెట్/ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలిపారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ . హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలో హుడా కేఫ్ నుండి చందనగర్ గాంధీ విగ్రహం వరకు రూ.1కోటి 80లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను స్థానిక ప్రజలు,నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు శేఖర్ ముదిరాజ్,నాయకులు రాజేందర్,భగత్,హాఫీజ్ పెట్ డివిజన్ టిఆర్ఎస్ ఎస్.సి సెల్ అధ్యక్షులు కంది జ్ఞానేశ్వర్,విష్ణు,వర్క్ ఇంస్పెక్టర్లు ఎల్లేష్,సత్యనారాయణ పాల్గొన్నారు..

## కొత్తపల్లి గ్రామంలో కామ్రేడ్ పోలే నరసింహా స్మారక స్తూపం ఆవిష్కరణ చేస్తున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





ఇబ్రహీంపట్నం జనవరి తేది 20 ప్రజాపాలన ప్రతినిధి : రంగరెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కామ్రేడ్ పోలే నరసింహా స్తూపం ఆవిష్కరణ కు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ. సిపిఎం పార్టీ కి ఎనలేని సేవలందించి పార్టీకి అండదండగా ఉంటూ ప్రజలను ప్రజా ఉద్యమాల వైపు మళ్ళించడం లో ముందు బాగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి గారు జిల్లా నాయకులు పగడాల యాదయ్య సీపీఎం యాచారం మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహా సిపిఎం మండల నాయకులు బ్రహ్మయ్య, నానక్ నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ కావలి జగన్ గ్రామ కో ఆప్షన్ సభ్యులు అలివేలు, ఐలయ్య ,గ్రామ శాఖ కార్యదర్శిలు కృష్ణ, జంగయ్య, అమరజీవి కామ్రేడ్ పోలే నరసింహ కుటుంబ సభ్యులు, పోలే శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చందు నాయక్ ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్,గ్రామ డివైఎఫ్ఐ కార్యదర్శి సైదుల్,ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు శివ ప్రసాద్, శ్రీకాంత్, శాఖ సభ్యులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం




మధిర జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి మధిర పట్టణంలో నూతనంగా ప్రారంభమైన ఆర్ఆర్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ మేనేజ్మెంట్ రంగా హనుమంతరావు ఆధ్వర్యంలో ఈరోజు పెట్రోల్ బంకు వారి తండ్రిగారైన రంగా వెంకటేశ్వరరావు తల్లి20ధర్మపత్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కుటుంబం వినియోగదారులకు రైతులకు సేవా కార్యక్రమంలో భాగంగా వినియోగదారులకు నిత్యం అండగా సర్వీస్ చేయటం కొరకు ఈ కార్యక్రమం చేసేవారని తెలిపారు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారుకార్యక్రమంలో మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా వ్యాపారవేత్త హీరో షోరూం అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి చల్లా శ్రీనివాస్ రెడ్డి ఎర్రగుంట రమేష్ మున్సిపల్ చైర్మన్ లతా జయకర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు కోటేశ్వరరావు వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం అధ్యక్షుల కృష్ణటిఆర్ఎస్ నాయకులు రంగా నారాయణ రావు కాంగ్రెస్ నాయకులు బాలరాజు కిషోర్ వేణు చిట్టిబాబు వాసు నాగభూషణం కట్ట గాంధీ దానికుమార్ వనమా కిరణ్ పురుషోత్తం లక్ష్మీనరసింహారావు కపిలవాయి జగన్ మోహన్ రావు లాయరు కోటేశ్వరావు రమేష్ సంగయ్య విలేకరులు శ్రీధర్ జీవి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ రాము మల్లికార్జున్.

## ఆదుకోండి బాబోయ్.. ఆదుకోండి.. మాకు సౌకర్యాలు కల్పించండి



మధిర జనవరి 20ప్రజా పాలన ప్రతినిధిమధిర 163 సర్వే నెంబర్లు మధిర మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన స్థలాల్లో లబ్ధిదారులు స్వచ్ఛందంగా వారు స్థలాలను శుభ్రం చేసుకొని గుడిసెల వేసుకునేందుకు నివాస స్థలాల్లో గుడిసెలు వేసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని లబ్ధిదారులు 8వ వార్డు కౌన్సిలర్ అప్పారావు లబ్ధిదారులు కలిసి నివాస స్థలాల పరిశీలించి మీ మీ సమస్యలు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ లత జయకర్ మీ సమస్యలు మాట్లాడి వార్డ్ కౌన్సిలర్ అప్పారావు మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మొండితోక లత జయకర్ కలిసి మీ సమస్యలపై త్వరలో నిర్ణయం తీసుకుంటారని మీకు నేను అండగా ఉంటానని ఆయన తెలిపారు లబ్ధిదారులు ఈ సందర్భంగా మాట్లాడుతూలింగాల కమల్ రాజు కి లత జయకర్ఈ సమస్యపై త్వరలో నిర్ణయం తీసుకుంటారని మేము మా స్థలాల్లో కూలీనాలీ చేసుకుని బతుకుతున్నావ్ ఇల్లు లేక ప్రభుత్వ స్థలాన్ని బాగా చేసుకుని సౌకర్యాలు కల్పించాలని మా స్థలంలో గుడిసెలు వేసుకుని ఉంటామని మీ ద్వారా మా స్థలాలకు కరెంట్ సౌకర్యం రోడ్డు మార్గం నీరు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు అందరం కలిసి తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు అందరు పాల్గొని మాకు సౌకర్యం కల్పించి త్వరలో నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను

## తాతా మదును కలిసి అభినందనలు తెలియజేసిన నేలకొండపల్లి తెరాస మండల నాయకులు..



పాలేరు జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య , ఆధ్వర్యంలో మండల తెరాస నాయకులు హైదరాబాద్ లో తాతా మధుని కలిసారు.ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయనకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ నిధులను జిల్లాకు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేయాలని కోరారు. తాతా మధు ను కలిసిన వారిలో డీసీఎంఎస్డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాఖమూరి సతీష్, సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గండు సతీష్,జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు,వజ్జా శ్రీనివాసరావు ఉన్నారు.

## మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం






హైదరాబాద్ 20 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మహబూబ్ నగర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కావలి రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం బేస్తవారం నాడు జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య హాజరైనారు. ఈ సమావేశంలో మెహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా మాల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎండవెట్ల యాదయ్య అదేవిధంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మహబూబ్ నగర్ జిల్లా వాసి బ్యాగరి మన్యం నియామకం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారికి ముఖ్య అతిథి చెన్నయ్య నియామక పత్రాలు అందజేశారు. మాల మహానాడు బలోపేతానికి అందరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యాగరి చెన్నయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల కృష్ణయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగీ ఆనందరావు మహబూబ్ నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరిందర్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కనుగడ్డ యాదయ్య జిల్లా, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించాలి: ప్రముఖ వ్యాపారవేత్త రంగా హనుమంతరావు






మధిర జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరావు పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి ముందుగ్గా వారి తండ్రి తల్లికి ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా మాట్లాడుతూకనిపించని దేవుళ్లు కంటే కనిపించే దేవుళ్లే మన తల్లిదండ్రులు.మనం ఏ స్థితిలో ఉన్న ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన కన్న తల్లిదండ్రులను గౌరవించడం అంటే ఆ తృప్తే వేరు. మనం ప్రతిరోజు ఎన్నో దేవుళ్ళు మొక్కుతాం కానీ ఆ దేవుళ్ళ కంటే మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే దేవుళ్ళతో సమానం అని భావించుకోవాలి దానికి నిదర్శనమే ఈ రోజు మధిర లో వ్యాపార రంగంలో ఎంత ఉన్నత స్థితిలో ఉన్నా కూడా తన కన్న తల్లిదండ్రులను గజమాలతో సత్కరించిన ప్రముఖ వ్యాపారవేత్త రంగా హనుమంతరావు దంపతులు. ఈరోజు ఆత్కూర్ క్రాస్ రోడ్ వద్ద వారు నూతనంగా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకు ప్రారంభించటానికి ముందు వారి తల్లిదండ్రులు లను ఘనంగా గజమాలతో, శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్న రంగా హనుమంతరావు దంపతులు. ఈ సంఘటన చూసిన వారు అక్కడ ఎంతో ముచ్చట పడ్డారు. ఈ రోజుల్లో కొందరు వారి తల్లిదండ్రులను అనాథ శరణాలయంలో వదిలేస్తున్నారు.మరి కొంతమంది వారి ఆలనా పాలనా పట్టించుకోకపోవడం నిజంగా శోచనీయ%శీ%.ఎవరికైనా తల్లిదండ్రుల దీవెనలు, ఆశీస్సులు ఉంటే వారి జీవితంలో ఉన్నత స్థితికి ఎదుగుతారని ప్రతి ఒక్కరు నమ్మాలి. ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులు దీవెనలు ఆశీస్సులు ఉంటే మనం చేసే ప్రతి పనిలో విజయం సాధించినట్టే. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తాత మధు ప్రమాణ స్వీకార మహెూత్సవానికి హాజరై అభినందనలు తెలిపిన పాలేరు టీమ్ కందాల ..



పాలేరు జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి హాజరైన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్యనాయకులు హైదరాబాదులోని శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తాత మధు కి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, టిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, రూరల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, సి డి సి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, నేలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, నేలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ కోటి సైదా రెడ్డి, ఎంపీపీలు శ్రీను, మంగీలాల్, నాయకులు వజ్జా శ్రీనివాసరావు, రేణు బాబు, తదితరులు పాల్గొన్నారు

## ఐకాన్ స్టార్ బ్రాండ్ వచ్చేస్తోంది



వెండితెరపై తమదైన స్టైల్ తో ఆకట్టుకుంటున్న స్టార్స్ కొందరు తమ బ్రాండ్ లని ప్రత్యేకంగా సృష్టిస్తూ మార్కెట్ లోకి వదులుతున్నారు. ఇప్పటికే బాలీవుడ్ లో చాలా మంది స్టార్స్ ఇలా తమ ప్రత్యేక బ్రాండ్ లని క్రియేట్ చేసి వాటిని తమ క్రేజ్ కి తగ్గట్టుగా వైరల్ చేస్తున్నారు. టాలీవుడ్ లో ఇప్పటికే రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ తన క్రేజ్ నే రౌడీ బ్రాండ్ గా మార్చి వస్త్ర ప్రంచంలో సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే.రౌడీ బ్రాండ్ కి భారీ క్రేజ్ వుంది. ఆ క్రేజ్ కి తగ్గట్టే న్యూ స్టైల్ డ్రెస్ డిజైన్స్ ని మార్కెట్ లోకి దించేసి తన సత్తా చాటుకుంటున్నారు విజయ్ దేవరకొండ. యూత్ లో ఆయనకున్న క్రేజ్ కారణంగా రౌడీ బ్రాండ్ హూజ్ సేల్ అవుతూ వస్త్ర ప్రపంచంలో సంచలనం సృష్టిస్తోంది. అల వైకుంఠపురములో టైమ్ లో బన్నీకి విజయ్ దేవరకొండ తన బ్రాండ్ డ్రెస్ ని గిఫ్ట్ గా అందించి వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే.ఇదే తరహాలో స్టార్ హీరోయన్ సమంత సాకీ పేరుతో కొత్త బ్రాండ్ ని ప్రారంభించి వస్త్ర ప్రపంచంలోకి ప్రవేశించారు. సామ్ బ్రాండ్ కూడా హ్యూజ్ సక్సెస్ కావడంతో పాన్ ఇండియా స్టార్ ఐకానిక్ హీరో అల్లు అర్జున్ కూడా ఈ రంగంలోకి ప్రవేశిస్తున్నారు. ఏఏ బ్రాండ్ పేరుతో వస్త్ర ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చక చకా జరిగిపోతున్నపట్టుగా తెలుస్తోంది.అయితే తను ప్రారంభించబోయే ఏఏ బ్రాండ్ డ్రెస్సెస్ అందరికి అందుబాటులో వుండేలా ప్లాన్ చేస్తున్నారట. ప్రైజ్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతీ ఒక్కరికీ తన బ్రాండ్ డ్రెస్సెస్ అందుబాటులో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నారని తెలిసింది. బన్నీ అంటే స్టైల్ కి మారు పేరు. అదే తన బ్రాండ్ లో కనిపిస్తూనే అందరికి ఆమోదయోగ్యమైన రేట్ లలో అందుబాటులో వుండేలా బన్నీ నిర్ణయం తీసుకుంటున్నారని చెబుతున్నారు.ఇప్పటికే పుష్ప తో పాన్ ఇండియా లెవెల్లో సంచలనం సృష్టించడమే కాకుండా వసూళ్ల పరంగానూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న నేపథ్యంలో బన్నీ ప్రారంభించనున్న ఏఏ బ్రాండ్ పాన్ ఇండియా స్థాయిలో వైరల్ అవడం ఖాయం అని ఆయన అభిమానులు చెబుతున్నారు.


## బన్నీ సినిమాకు కేంద్రం పబ్లిసిటీ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన చిత్రం పుష్ప ది రైజ్. సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ గత ఏడాది డిసెంబర్ 17న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో విడుదలైన ఈ మూవీకి ఉత్తరాదిలో మేకర్స్ ఎలాంటి ప్రచారాన్ని నిర్వహించలేదు. కేవలం మౌత్ టాక్ తో పాటు హిందీ డబ్బింగ్ వెర్షన్ దువ్వాడ జగన్నాథమ్ సరైనోడు చిత్రాలు ఈ మూవీకి ఉత్తరాదిలో భారీ క్రేజ్ ని తెచ్చి పెట్టాయి. దీంతో పుష్ప ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీని సృష్టించిన ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురిచేసింది. ఏకంగా ఉత్తరాదిలో 85 కోట్ల మార్కుని దాటి ఆశ్చర్యపరిచింది. దీంతో పుష్ప ఫీవర్ కేవలం దక్షిణాదికే కాదని ఉత్తరాదిని కూడా ఊపేస్తోందని క్లారిటీ వచ్చేసింది. ఇదిలా వుంటే పుష్ప క్రేజ్ ని కేంద్రం కూడా వాడుకోవడం మొదలు పెట్టింది. అంతే కాకుండా పుష్పకు పాన్ ఇండియా స్థాయిలో ప్రచారాన్ని అందించడం మొదలుపెట్టింది.స్వయంగా కేంద్ర ప్రచార మంత్రిత్వ సమాచార శాఖ రంగంలోకి దిగడం విశేషం. దేశ వ్యాప్తంగా ఒమిక్రాన్ కరోనా కేసులు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో పుష్ప చిత్రంలోని తగ్గేదే లే.. డైలాగ్ ని వాడేసుకుంటూ బన్నీ స్టిల్ ని ప్రమోట్ చేయడం ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. బన్నీ పుష్పలో తగ్గేదేలే.. అంటూ చెప్పే డైలాగ్ ని స్టిల్ ని వాడుకుంటూ మాస్క్ తగిలించి మాస్క్ తీసేదేలేఅంటూ అదిరిపోయే మీమ్ ని క్రియేట్ చేసింది.దీంతో బన్నీ పాన్ ఇండియా లెవెల్లో ఫేమస్ స్టార్ గా మారిపోయారు. దీంతో సినీ వర్గాలు బన్నీ కోసం స్వయంగా కేంద్ర సమాచార శాఖ రంగంలోకి దిగడం ఏంటని పుష్ప డైలాగ్ ని వాడుకుంటూ ఇండైరెక్ట్ గా పుష్ప కు ప్రచారం చేయడం ఏంటని అంతా అవాక్కవుతున్నారు. గతంలో బన్నీ నటించిన అల వైకుంఠపురములో చిత్రానికి కూడా ఇదే జరిగింది. ఈ మూవీలోని పాటలకు క్రికెటర్స్ ఫిదా కావడమే కాకుండా ఆ పాటలని రీక్రియేట్ చేసి సినిమా వైరల్ అయ్యేలా చేశారు.అంతే కాకుండా ఇప్పుడు పుష్ప




వాకింగ్ స్టైల్ అంటూ ఓ వీడియో నెట్టింట వైరల్ గా మారింది.. దీన్ని కూడా సెలబ్రిటీలు భీభత్సవంగా వాడేస్తారని బన్నీ ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇదిలా వుంటే తెలంగాణ ప్రభుత్వం కూడా డెల్టా హె.. యా ఒమిక్రాన్ మై మాస్క్ ఉతరేగా నహీ.. అంటూ కేంద్ర సమాచార శాఖ పుష్పని వాడేసుకుంటే అదే డైలాగ్ ని తెలుగులో తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వాడేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదంతా గమనించిన వారంతా అదృష్టం అంటే బన్నీదే.. పైసా ఖర్చు పెట్టకుండా ఓ పక్క క్రికెటర్లు కేంద్రం తెలంగాణ ప్రభుత్వం పుష్ప చిత్రానికి ప్రచారం కల్పిస్తున్నారంటూ వాపోతున్నారు.

## 200 కోట్లతో బాలయ్య "అఖండ" సెన్సేషన్..!




నందమయూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన లేటెస్ట్ భారీ సినిమా "అఖండ" చిత్రం ఈరోజుతో 50 రోజుల థియేట్రికల్ రన్ ని పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం 100 కి పైగా సెంటర్స్ లో 50 రోజులు పూర్తి చేసుకొని దుమ్ము లేపింది. దర్శకుడు బోయపాటి శ్రీను, బాలయ్య కాంబో అంటే ఉండే అంచనాలు అన్నిటినీ మించి ఈ చిత్రం సాలిడ్ హిట్ అయ్యింది.ఇక ఈరోజు 50 రోజులు కంప్లీట్ చేసుకుంటుండడం రేపు ఓటిటి లో రిలీజ్ అవుతుండడం జరగనున్న సందర్భంలో మేకర్స్ ఈ సినిమా పై ఇంట్రెస్టింగ్ అంశాన్ని రివీల్ చేశారు. ఈ చిత్రం టోటల్ గా 200 కోట్ల క్లబ్ లో చేరిందట. థియేట్రికల్ గా ఆల్రెడీ ఈ సినిమా 150 కోట్ల గ్రాస్ మార్క్ ని క్రాస్ చేసిన సంగతి తెలిసిందే. మరి మిగతా 50 కోట్లను నాన్ థియేట్రికల్ గా అందుకుని టోటల్ గా ఈ చిత్రం 200 కోట్ల క్లబ్ లో నిలిచినట్టు తెలిపారు. దీనితో ఏఈ రకంగా బాలయ్య మొట్టమొదటి సారిగా 200 కోట్ల క్లబ్ లో ఎంటర్ అయ్యారు. ఇక ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా నటించగా థమన్ మైండ్ బ్లోయింగ్ మ్యూజిక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ద్వారకా క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.

## సెల్ఫిష్ అవ్వబోతున్న ఆషీష్ రెడ్డి



దిల్ రాజు ఫ్యామిలీ నుంచి శిరీష్ తనయుడు ఆశిష్ రెడ్డి హీరోగా పరిచయం అయిన విషయం తెలిసిందే. ఆశిష్ హీరోగా తెరంగేట్రం చేసిన చిత్రం రౌడీ బాయ్స్. శ్రీహర్ష కొనుగంటి డైరెక్ట్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం ఈ సంక్రాంతికి జనవరి 14న విడుదలై అనూహ్య విజయాన్ని సాధించింది. హీరోగా ఆశిష్ రెడ్డికి మంచి పేరు తెచ్చిపెట్టింది. దిల్ రాజు మాసీవ్ ప్రమోషన్స్ ఈ సినిమాకు అనుపమ పరమేశ్వరన్ ఆశిష్ రెడ్డిల లిప్ లాక్ యూత్ లో ఈ మూవీకి భారీ క్రేజ్ ని తెచ్చిపెట్టాయి.దీంతో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టి మంచి హిట్ అనిపించుకుంది. సంక్రాంతి సీజన్ కావడంతో తొలి ఐదు రోజుల్లో ఈ మూవీ 7 కోట్ల గ్రాస్ ని 4 కోట్ల షేర్ ని రాబట్టిందని స్వయంగా దిల్ రాజు వెల్లడించారు. ఈ మూవీ ఇచ్చిన సక్సెస్ జోష్ లో వున్న దిల్ రాజు తాజాగా ఆశిష్ రెడ్డి నెక్ట్ ప్రాజెక్ట్ ని ప్రకటించేశారు. సెల్ఫిష్ పేరుని ఈ ప్రాజెక్ట్ కి ఫైనల్ చేసినట్టుగా తెలుస్తోంది. ఈ చిత్రానికి సుకుమార్ శిష్యుడు కాశి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈ మూవీకి సుకుమార్ కథని అందించడమే కాకుండా వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ గా కూడా వ్యవహరించనున్నారు. దీంతో సుకుమార్ కథతో మరోసారి వారసుడిని దిల్ రాజు రీలాంఛ్ చేయబోతున్నారంటూ వార్తలు షికారు చేస్తున్నాయి. సుకుమార్ శిష్యులు బ్లాక్ బస్టర్ హిట్ లని అందిస్తారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల ఉప్పెనతో దర్శకుడిగా పరిచయమైన సుకుమార్ శిష్యుడు సానా బుచ్చిబాబు నూతన దర్శకుడిగా రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. తొలి చిత్రాన్నే 100 కోట్ల క్లబ్ లో చేర్చడంతో సుక్కు శిష్యులపై టాలీవుడ్ లో క్రేజ్ ఏర్పడింది. దీంతో మరో శిష్యుడు కాశీ చేయబోతున్న సెల్ఫిష్ పై కూడా భారీ అంచనాలు ఏర్పడినట్టుగా చెబుతున్నారు. విభిన్నమైన టైటిల్ లో రాబోతున్న ఈమూవీకి సంబంధించిన మరిన్ని వివారలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారట.

## రవితేజ కు విలన్ గా 'రంగస్థలం' బ్యూటీ..?

మాస్ మహారాజా రవితేజ హీరోగా సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "రావణాసుర". సంక్రాంతి సందర్భంగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైంది. ఇందులో రవితేజ లాయర్ పాత్రలో కనిపించనున్నారు. అక్కినేని హీరో సుశాంత్ కీలక పాత్ర పోషించనున్నారు. అయితే ఈ సినిమాలో ఓ యంగ్ బ్యూటీ విలన్ గా నటిస్తోందని టాక్ వినిపిస్తోంది. ఇటీవల కాలంలో హీరోయిన్స్ కేవలం గ్లామర్ రోల్స్ కాకుండా నటనకి ఆస్కారం ఉన్న అన్ని రకాల పాత్రలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ విలన్ పాత్రలు కూడా చేశారు. రవితేజ హీరోగా నటించిన 'క్రాక్' సినిమాలో



వరలక్ష్మి శరత్ కుమార్ విలన్ గా నటించగా.. ఇప్పుడు 'రావణాసుర' చిత్రంలో పూజిత పొన్నాడ విలన్ క్యారెక్టర్ చేస్తున్నట్లు సమాచారం.వైజాగ్ ప్రాంతానికి చెందిన తెలుగమ్మాయి పూజిత పొన్నాడ 'దర్శకుడు' చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత 'రంగస్థలం' 'కల్కి' వంటి సినిమాలలో కీలక పాత్రలు పోషించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం అర డజనుకు పైగా చిన్నా చితక చిత్రాల్లో నటిస్తున్న పూజిత.. ఇప్పుడు "రావణాసుర" చిత్రంలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనుందని అంటున్నారు.ఇంతకముందు రవితేజ సినిమాలో విలన్ పాత్ర కోసం 'హుషారు' 'జాంబిరెడ్డి' 'బంగార్రాజు' సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన దక్ష నగార్కర్ ను తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఇప్పుడు లోకల్ బ్యూటీ పూజిత పొన్నాడ విలన్ గా చేస్తోందని టాక్ వచ్చింది. మరి ఈ ఇద్దరు ముద్దుగుమ్మల్లో ఎవరు విలనో తెలియాలంటే ఇంకొన్నాళ్ళు ఆగాల్సిందే. ఇకపోతే రావణాసుర" సినిమాలో పూజిత పొన్నాడ – దక్ష నగర్కార్ లతో పాటుగా అనూ ఇమాన్యుల్ – ఫరియా అబ్దుల్లా – మేఘా ఆకాశ్ వంటి మరో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈ యాక్షన్ థ్రిల్లర్ కు కథ అందిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ మరియు ఆర్టీ టీమ్ వర్క్స్ బ్యానర్స్ అభిషేక్ నామా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## హరి హర వీరమల్లు" లో మరో భారీ సెట్ కి రంగం సిద్ధం.?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సినిమాల్లో భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న మొట్ట మొదటి పాన్ ఇండియన్ సినిమా "హరిహర వీరమల్లు". విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్ల ముడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై పవన్ అభిమానుల్లో నెక్ట్ లెవెల్ అంచనాలు కూడా ఉన్నాయి.అయితే ఇది వరకు వచ్చిన పోస్టర్స్ గ్లింప్స్ లలో ఈ సినిమా ఎంత గ్రాండ్ గా ఉంటుంది అనేది కూడా అర్ధం అయ్యింది. అలాగే ఈ సినిమాలో భారతదేశానికి చెందిన పురాతన సెట్టింగ్ లు వేస్తున్నారని కూడా తెలిసిందే. ఇప్పటికే అలాంటి సెట్స్ లో కీలక సన్నివేశాలను తీసిన మేకర్స్ ఇప్పుడు ఇంకో భారీ సెట్టింగ్ కి వెయ్యడానికి రంగం సిద్ధం చేస్తున్నారట.అది కూడా 17వ శతాబ్దం నాటి చాందిని చౌక్ సెట్టింగ్ అన్నట్టు తెలుస్తుంది. రానున్న రోజుల్లో ఈ సెట్టింగ్స్ లో షూటింగ్ జరగనుందట. దీనిని కూడా ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి నే దగ్గరుండి చేయిస్తున్నారని తెలుస్తుంది. మరి విజువల్ గా ఇదెలా ఉంటుందో చూడాలి. ఇక ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుండగా కీరవాణి సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989